విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

గురువారం 21 ఆగస్టు 2025 8 పేజీలు

కట్ట కోసం తిప్పలు!

- రైతులను వేధిస్తున్న యూరియా కొరత
- పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్న వ్యవసాయశాఖ సహకార శాఖ
- పట్టించుకోని పాలకులు, అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రైతులు

ఖరీఫ్ ప్రారంభంలోనే రైతులకు ఎరువుల తిప్పలు మొదలయ్యాయి... ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. రైతుల సమస్యలు మాత్రం తీరడంలేదు. ముఖ్యంగా వరిపంటకు యూరియా కొరత వేధిస్తోంది... వరినాట్లు వేసిన వెంటనే యూరియా వేయాల్సి ఉండాలి ఉండగా, దొరక్క ఇబ్బందులు పడుతున్నారు...

విశాలాంధ్ర-ఏ కొండూరు : మండలంలో విస్తారంగా కురుస్తున్న వానా కాలం సీజన్ నాట్లు ముగింపు దశకు చేరుకున్నాయి చెరువులు కింద నాట్లు వేసే ప్రక్రియ కూడా ముమ్మరంగా సాగుతుంది వరినాట్లు పడిన 10 నుండి 15 రోజుల్లో రైతులకు ప్రతి ఎకరాకు ఒక కట్ట నుండి -మిగతా 2 లో ...

నేతన్నలకు ముద్ర రుణాలు

మంత్రి సవిత

విశాలాంధ్ర-మంగళగిరి : అర్హులైన నేతన్నలందరికీ సకాలంలో ముద్ర రుణాలు అందజేయాలని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. చేనేత కుటుంబాలకు ఉచిత విద్యుత్ ఫలాలు అందజేసేలా గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఆప్కో ద్వారా అమ్మకాలు పెంచాలని, ముఖ్యంగా నూతన డిజైన్‌లతో తయారు చేసిన చేనేత దుస్తులపై సోషల్ మీడియా ద్వారా వినియోగదారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని చేనేత, జౌళి శాఖ కమిషనరేట్‌లో బుధవారం ఆ శాఖాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి సవిత పాల్గొన్నారు. కమిషనర్ రేఖారాణి చేనేత, జౌళి శాఖలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. వన్ డిస్ట్రిక్ - వన్ ప్రొడెక్ట్ కింద రాష్ట్ర వ్యాప్తంగా 36 ఉత్పత్తులు గుర్తించినట్లు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ వన్ డిస్ట్రిక్ - వన్ ప్రొడక్ట్‌గా మరిన్ని ఉత్పత్తులను ఎంపిక చేయాలని సూచించారు. ఇటీవల కేంద్రం ప్రకటించిన ఓడీ ఓపీ అవార్డుల్లో 9 అవార్డులు ఏపీకి రావడం ఆనందకరమంటూ అభినందించారు. వచ్చే ఏడాది మరిన్ని అవార్డులు వచ్చేలా కృషి చేయాలని తెలిపారు. రాష్ట్రంలో క్లస్టర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో 93 వేల చేనేత కుటుంబాలకు 200 యూనిట్లు, మరమగ్గం కలిగిన 11,488 కుటుంబాలకు 500 యూనిట్లు అందజేస్తున్నామన్నారు. చేనేతలకు -మిగతా 2 లో ...

సీపీఐ గుంటూరు జిల్లా సహాయ కార్యదర్శిగా చిన్ని తిరుపతయ్య

విశాలాంధ్ర-మంగళగిరి : గుంటూరులో విజయవంతంగా నిర్వహించిన సీపీఐ 26వ మహాసభలలో జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నికైన చిన్ని తిరుపతయ్యను పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మంగళగిరి సీపీఐ కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. ఆయనకు శాలువా కప్పి, పూలమాల వేసి -మిగతా 2 లో ...

కార్మికవర్గం కదలిరావాలి

సీపీఐ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి : ఎస్ వెంకటసుబ్బయ్య

విశాలాంధ్ర-విజయవాడ: భారత కమ్యూనిస్టు పార్టీ 28వ రాష్ట్ర మహాసభలు ఈనెల 23 నుండి 25 వరకు ఒంగోలులో జరుగుతున్నందున కార్మిక వర్గం కదిలి రావాలని, మహాసభల సందర్భంగా జరుగు ర్యాలీ బహిరంగ సభలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఎస్.వెంకటసుబ్బయ్య పిలుపునిచ్చారు.బుధవారం గొల్లపూడి లో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి మరియు కోశాధికారి బీవీపీ కొండలరావు తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో కమ్యూనిస్టు పార్టీ పుట్టి 2025 డిసెంబర్ 26కు 100 సంవత్సరాలు పూర్తి కావస్తుందని ఈ వంద సంవత్సరాల్లో అశేషమైన త్యాగాలతో అనేకమంది అమర వీరుల రక్త తర్పణతో అనేక బలిదానాలతో కార్మిక వర్గానికి -మిగతా 2 లో ...

3 వేల మందితో జనసేవాదళ్ కవాతు

సీపీఐ రాష్ట్ర మహాసభలకు వేలాదిగా తరలి రావాలి : నార్ల వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-చల్లపల్లి : 23 నుండి 25 వరకు ప్రకాశం జిల్లా ఒంగోలు లో జరగబోయే సిపిఐ రాష్ట్ర మహాసభలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలి వచ్చి మహా సభలను విజయవంతం చేయాలని సీపీఐ కృష్ణా జిల్లా కార్య దర్శి నార్ల వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. చల్లపల్లిలోని శ్రీ చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నిర్మాణపరమైన విషయాలు, ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిణామాలపై చర్చ జరుగుతుందన్నారు. గ్రామ శాఖ నుండి పార్టీ బలోపేతానికి మహాసభ వేదిక కాబోతున్నాయని తెలిపారు. దేశవ్యాప్తంగా రైతాంగ, కార్మిక ప్రజా వ్యతిరేక విధానలపై చర్చ జరుగు తుందన్నారు. కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ మహా సభలను విజయవంతం చేయాలని కోరారు. రానున్న రోజుల్లో పార్టీ నిర్వహించాల్సిన కార్యక్రమాలపై తీర్మానాలు ప్రవేశపెట్టనున్నట్టు ఆయన పేర్కొన్నారు. మూడు వేల మంది జనసేవ దళ్ వలంటీర్లతో కవాతు నిర్వహించడం జరుగు తుందని నార్ల తెలిపారు. వెయ్యి మంది కళాకారులతో ఈ ప్రదర్శన కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. వేలాది మంది యువ కమ్యూనిస్టులు -మిగతా 2 లో ...

భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు

దసరా ఉత్సవాల సమీక్షలో మంత్రి ఆనం

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని దేవాదాయ ధర్మదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. గురువారం విజయవాడ బ్రహ్మణవీధి జమ్మిదొడ్డి కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే సుజనా చౌదరి, జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ రాజశేఖరబాబు, దేవాదాయ కమిషనర్ రామచంద్రమోహన్, ఈవో, శీనా నాయక్‌తో, ఇతర అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఆనం రామానారాయణ రెడ్డి మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధిలు సమన్వయంతో సమిష్టిగా దసరా ఉత్సవాలు విజయవంతంగా నిర్వహిస్తామని చెప్పారు. సెప్టెంబర్ 22వతేదీ నుంచి అక్టోబర్ 2వతేదీ వరకు దసరా ఉత్సవాలు జరుగుతాయన్నారు. ఈ ఏడాది 11 రోజులు పాటు దసరా ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. సెప్టెంబర్ 29వతేదీన మూలానక్షత్రం రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమ్మవారి పట్టు వస్త్రాలు సమర్పిస్తారన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రశాంతంగా అమ్మవారి దర్శనం కలిగేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

(మొదటి పేజీ తరువాయి)

3 వేల మందితో జనసేవాదళ్ కవాతు

ఈ మహాసభలలో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రదర్శనలో కృష్ణా జిల్లా నుండి వేలాదిగా పార్టీ శ్రేణులు పాల్గొని ఈ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ రాష్ట్ర మహాసభలలో సీపీఐ జాతీయ నాయకులు డి. రాజా కె. నారాయణ, ఆంధ్ర తెలంగాణ రాష్ట్ర పార్టీల ముఖ్య నాయకులు పాల్గొనన్నట్లు ఆయన తెలిపారు. కావున ప్రజలు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో ఈ మహాసభలకు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

సీపీఐ గుంటూరు జిల్లా సహాయ కార్యదర్శిగా చిన్ని తిరుపతయ్య

ఘనంగా సత్కరించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ తాజాగా లభించిన ఈ పదవి తనకు గౌరవం కాదని, బాధ్యత అని పేర్కొంటూ ప్రజా సమస్యల పరిష్కారమే సీపీఐ లక్ష్యమని తిరుపతయ్య స్పష్టం చేశారు. సీపీఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, సహాయ కార్యదర్శి నందం బ్రహ్మేశ్వరరావులు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అసమానతలు, ఎదుర్కొనే దిశగా కేంద్రంలో బీజేపీ అవలంబిస్తున్న మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలని వారు అన్నారు. జిల్లా సహాయ కార్యదర్శిగా చిన్ని తిరుపతయ్యను ఎన్నుకోవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ నాయకులు, నేతలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి, సీపీఐ 4వ వార్డు శాఖ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, జవ్వాది సాంబశివరావు, ఉదత శ్రీనివాసరావు, ఆకురాతి శ్రీనివాసరావు, గోహర్ జానీ, బాపనపల్లి కోటేశ్వరరావు, షేక్ సుభాని, వల్లభాపురం నాగేశ్వరరావు, బాపనపల్లి వెంకటేశ్వరరావు, మత్తె అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

తుల్లిమిల్లి రామకృష్ణ సన్మానం:

సీపీఐ గుంటూరు జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్న సందర్భంగా చిన్ని తిరుపతయ్య యాదవ్‌ను బీజేపీ ఓబీసీ మోర్చా గుంటూరు జిల్లా అధ్యక్షులు తుల్లిమిల్లి రామకృష్ణ యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలబడి ఎల్లప్పుడూ వారి కోసమే పోరాడుతున్న తిరుపతయ్య ఈ పదవి ఆయన వన్నెతెస్తారని అన్నారు. తమ తండ్రి ఆశయాలను అనుసరిస్తూ ఆయన అడుగుజాడల్లో ముందుకు సాగుతున్న తిరుపతయ్య భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు బొమ్మనబోయిన రాజేంద్రప్రసాద్, వాసా ప్రేమ్‌కుమార్, వేమూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కార్మికవర్గం కదలిరావాలి

ప్రజానీకానికి అనేక హక్కులు సాధించి పెట్టిన ఘనత కమ్యూనిస్టు పార్టీకే దక్కుతుందన్నారు.ఈ దేశ స్వాతంత్రంలో పాల్గొన్నటువంటి పార్టీలు కేవలం కాంగ్రెస్,కమ్యూనిస్టు పార్టీలేనని అన్నారు. రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యవాదులను ఈ దేశం నుండి తరిమి కొట్టడానికి అనేక కుట్ర కేసులను ఎదుర్కొని పోరాడి నిలబడిందని కాన్పూర్, పెషవర్ , మీరట్ కుట్రకేసులు ఎదుర్కొన్నదని అనేకమంది నాయకులు జైలుకు వెళ్లి స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు. అనేక ప్రజా హక్కులను సాధించిన పార్టీ, తెలంగాణలో వెట్టిచాకిరి విముక్తినీ రూపుమాపి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగించి 4,000 మంది ప్రాణాలను బలిదానాలు గావించిన గొప్ప చరిత్ర కలిగిన పార్టీ అన్నారు.ముఖ్యంగా బ్యాంకులు జాతీయ కరణ,రాజభరాణలు రద్దు,గావించతానికి గోష్టగా పోరాడింది,కులవివష్టకు వ్యతిరేకంగా ప్రజలకు సమాన హక్కుల కోసం సాంఘిక న్యాయం కోరకుపోరని ప్రజల పక్షన నిఖార్సుగా నిలిచిందన్నారు. గొప్పగా జరుగుతున్న రాష్ట్ర మహాసభలను కార్మిక వర్గం తన భుజస్కందాలపై నిలుపుకొని సంఘటిత,అసంఘటిత కార్మిక వర్గాన్ని ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలను పెద్ద ఎత్తున సమీకరించి జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏవివి సత్యనారాయణ పాల్గొనడం జరిగింది.

నేతన్నలకు ముద్ర రుణాలు

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చే ఉచిత విద్యుత్‌పై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.

నూతన సంఘాలు ఏర్పాటు చేయండి

రాష్ట్రంలో చేనేత సహకార సంఘాల ఎన్నికలకు ప్రభుత్వం సమాయత్తమవుతోందని మంత్రి సవిత వెల్లడించారు. నూతన సహకార సంఘాల ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. సహకార సంఘాల ఏర్పాటులో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. నూతన సహకార సంఘాల ఏర్పాటుపై తరుచూ సమీక్షలు చేయాలని కమిషనర్ రేఖారాణిని మంత్రి సవిత ఆదేశించారు.

డిసెంబర్‌లోగా 70 శాతం మేర ముద్ర రుణాలివ్వాలి

2025-26లో ముద్ర రుణాలు ఎంతమందికి ఇచ్చినట్లు మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు. అర్హులైన నేతన్నలందరికీ ముద్ర రుణాలు సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయి అధికారులు తమ పరిధిలో ఉన్న బ్యాంకర్లతో చర్చించి, రుణాల మంజూరు ఆలస్యం చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి నిర్దేశించిన లక్ష్యంలో 70 శాతం మేర ముద్ర రుణాలు అందించాలని స్పష్టంచేశారు. లబ్ధిదారుల ఎంపికలో ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకోవాలని మంత్రి సవిత తెలిపారు.

ఆప్కో అమ్మకాలు పెంచండి

రాష్ట్రంలో ఉన్న 92 ఆప్కో షోరూమ్‌ల ద్వారా అమ్మకాలు మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సవిత ఆదేశించారు. ఆప్కో షోరూమ్‌ల ద్వారా గతేడాది రూ.35.60 కోట్ల అమ్మకాలు జరిగాయన్నారు. ఈ ఏడాది అమ్మకాలు మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. కస్టమర్లకు వేగవంతమైన సేవలు అందించాలని, షోరూమ్‌లను ఆకర్షించేలా తీర్చిదిద్దాలని స్పష్టంచేశారు. నూతన డిజైన్లతో రూపొందించిన దుస్తులను షోరూమ్‌ల్లో ప్రదర్శనగా పెట్టాలన్నారు. ముఖ్యంగా ఈ కామర్స్ ద్వారా అమ్మకాలు పెంచాలన్నారు. సోషల్ మీడియా ద్వారా చేనేత దుస్తులపై విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. ఎయిర్ పోర్టుల్లో ఉన్న ఆప్కో షోరూమ్‌ల్లో చేనేత దుస్తులతో పాటు హస్త కళారూపాలను కూడా అమ్మకానికి పెట్టాలని మంత్రి సవిత ఆదేశించారు.

సక్సెస్ మీట్‌లు నిర్వహించండి

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత చేనేతల సంక్షేమానికి, అభివృద్ధికి అమలు చేస్తున్న పథకాల గురించి సక్సెస్ మీట్‌లు నిర్వహించాలని మంత్రి సవిత ఆదేశించారు. చేనేతలకు 50 ఏళ్లకే రూ.4 వేల పెన్షన్లు ఇస్తున్నామన్నారు. ఇటీవల ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం చుట్టామన్నారు. త్రిఫ్ట్ ఫండ్ నిధులు కూడా మంజూరు చేశామన్నారు. 5 శాతం మేర జీఎస్టీ మినహాయింపుపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్లస్టర్లు, టెక్స్‌టైల్స్ పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నేతన్న భరోసా పథకం పేరుతో చేనేత కుటుంబానికి రూ.25 వేల ఆర్థిక సాయం అందజేయాలని సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించారన్నారు. ఈ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలన్నారు. ఇందుకోసం గ్రామ స్థాయిలో సక్సెస్ మీట్‌లు నిర్వహించాలని చేనేత, జౌళి శాఖాధికారులకు మంత్రి సవిత ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చేనేత, జౌళి శాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, వివిధ జిల్లాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

కట్ట కోసం తిప్పలు!

(మొదటి పేజీ తరువాయి)

రెండు కట్టలు చొప్పున యూరియాను అయితే రైతులు వినియోగిస్తారు. అలానే మరి ఒకవైపు పత్తి, మొక్కజొన్న, పంటలకు కూడా యూరియా వినియోగం పెరుగుతుంది. మండల వ్యాప్తంగా అవసరమైన యూరియా కోసం డిమాండ్ ఎక్కువ అవుతుంది. రైతులకు సరిపడా యూరియా కోసం అధికారులు చేస్తున్న ప్రయత్నాలు కూడా ఫలించడం లేదు. ప్రైవేట్ ఎరువుల దుకాణాల వద్ద స్థానికంగా గ్రామాలలో ఉన్న పిఏసిఎఎస్,(వ్యవసాయ సహకార సంఘాలు) వద్దకు యూరియా కోసం వెళ్ళిన రైతులకు నిరాశే ఎదురవుతుందని రైతులు వాపోతున్నారు. మండలంలోని చీమలపాడు, ఏ కొండూరు, కంభంపాడు, పోలిశెట్టిపాడు, కోడూరు, గొల్లమందల, మాధవరం గ్రామాలకు సహకార సంఘ సొసైటీలు ఉన్నాయి. కానీ చీమలపాడు మాధవరం గొల్లమందల పోలిశెట్టిపాడు సొసైటీలు కనీసం ఈ ఏడాదికి సంబంధించిన ఫర్టిలైజర్ లైసెన్స్ రెవిన్యూల్ మంజూరు కొరకు అనుమతులు కోరలేదు అనేది ప్రధాన అభియోగంగా వ్యవసాయ శాఖ అధికారుల నుండి వినిపిస్తున్న మాట. ఖరీఫ్ సీజన్ ఆరంభ సమయంలోనే కోఆపరేటివ్ సొసైటీలు యూరియా నిల్వలు పెట్టి ఉండి ఉంటే రైతులకు ఈ గడ్డు పరిస్థితులు వచ్చేవి కావని మండల ప్రాంత రైతులు అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యూరియా కోసం రైతులు ఇంత అగచాట్లు పడుతున్న జిల్లా స్థాయి కోపరేటివ్ అధికారులు మిన్ను కుండిపోవడంలో ఆంతర్యం ఏమిటో అర్థం కాని పరిస్థితి అని రైతులంటున్నారు. యూరియా బస్తా ధర ప్రభుత్వ నిబంధనల ప్రకారం రూ.266.50 పైసలు అయితే ప్రస్తుత ధర ఉంది. కానీ ప్రైవేట్ ఎరువుల దుకాణాల్లో సుమారు 300 నుండి 350 వరకు యూరియాను అమ్ముతున్నారు. మండలంలోయూరియా కొరత ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. యూరియాపై వ్యవసాయ శాఖ అధికారులను రైతులు గట్టిగా ప్రశ్నిస్తే వారు 15 రోజులుగా ఇదిగో ఆర్డర్లు పెట్టాము రేపు వస్తుంది ఎల్లుండి వస్తుంది అని సాకులు చెప్తున్నారే తప్ప యూరియాను అందుబాటులోకి తీసుకువచ్చే పరిస్థితులు అయితే మాత్రం కనబడడం లేదు. ఏదైనా ప్రైవేట్ దుకాణం వారు యూరియాను ఆర్డర్ పెడితే యూరియా దుకాణంలోకి వస్తే నిమిషాల ప్రకారం యూరియా అయిపోతుందని ప్రైవేట్ దుకాణదారులు అంటున్నారు. యూరియాపై ఎంత కొరత ఉన్నా ఖరీఫ్ సీజన్ ఆరంభం ముందు నిల్వలు పెట్టకపోవడంలో జిల్లాస్థాయి అధికారులు అలసత్వం ఎంతో ఉందనేది యూరియా పై రైతుల పడుతున్న అకచాట్లను చూస్తేనే రైతులకుఅర్థం అయిపోతుంది అని చెప్పవచ్చు. ఏది ఏమైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రైతులు చేస్తున్న మేలును కీడు చేసే విధంగా పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రాంత రైతులు అనుకుంటున్నారు. సహకార సంఘాల్లో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అమ్మాల్సిన ఎరువులు పురుగుమందులను ప్రతి ఒక సంవత్సరం ఏదో ఒక వంక పెడుతూ స్థానిక సెక్రటరీ మందులను అమ్మడం లేదు. మండల ప్రాంతం రైతుల నుంచి స్పష్టంగా వినపడుతుంది. వ్యవసాయ శాఖ జిల్లా అధికారులు కో ఆపరేటివ్ శాఖ జిల్లా అధికారులు ఇప్పటికైనా మొద్దు నిద్రను వీడి ఆర్ఎస్‌కే సేవా కేంద్రాలు, కోపరేటివ్ సొసైటీలో పూర్తిస్థాయిలో ఎరువులు పురుగుమందులు అమ్మేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఇదంతా ఎలా ఉంటే మూలిగే నక్కపై తాటికాయ పడ్డ చందంగా రైతుల దుస్థితి దయనీయంగా మారిందనే చెప్పవచ్చు. గత సంవత్సరం మిర్చి మామిడి పత్తి పంటలను సాగుచేసిన రైతులు దిగుబడును రాక అపార నష్టాన్ని అయితే చవిచూశారు. ఈ సంవత్సరం కొద్దిగా సకాలంలో వర్షాలు పడటంతో పంటలు సాగు విధానానికి అన్నీ అనుకూలంగా ఉన్న తరుణంలో ఎరువులు కొరత తీవ్ర ఆందోళనకు గురిచేస్తుందని రైతులు ఒక ఎంత ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. యూరియా కోసం అయితే పక్క రాష్ట్రమైన తెలంగాణ కూడా వెళుతున్నామని అక్కడ కూడా యూరియా అయితే లేదు అనే సమాధానమే వస్తుందని రైతులు అంటున్నారు. కొంతమంది ప్రైవేట్ ఎరువుల దుకాణదారులైతే 28 28 లేదా 20 20 ముందు కట్టను కొనుగోలు చేస్తే యూరియా కట్టను ఇస్తామని ఆంక్షలు పెడుతున్నారని రైతులు వాపోతున్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ కృష్ణాజిల్లా కోపరేటివ్ శాఖ అధికారులతోనూ జిల్లా స్థాయి వ్యవసాయ శాఖ అధికారులతోనూ మరియు మార్కఫెడ్ శాఖల అధికారులతో మాట్లాడి ప్రైవేట్ ఎరువుల దుకాణాలలోనూ మరియు కోపరేటివ్ సొసైటీలలో యూరియా నిల్వలు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను మండల ప్రాంత రైతులు డిమాండ్ చేస్తున్నారు.

అధ్యాపకులకు సత్కారాలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వక్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వృత్తి విద్య కోర్సు అధ్యాపకులైన అప్పికట్లవాసు బాబు, చలమలశెట్టి. ఆనంద్ లక్ష్మి నారాయణలకు అభినందన సభ నిర్వహించి విద్యార్థుల సమక్షంలో సత్కరించారు. ఆ ఇద్దరు అధ్యాపకులు 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఈనెల 15వ తారీఖున కృష్ణాజిల్లా ఇన్చార్జి కలెక్టర్ గీతాంజలి శర్మ మరియు మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదగా ప్రశంసా పత్రాలు పొందారు. ప్రిన్సిపాల్ డి సత్యనారాయణ అధ్యాపకులను దుశ్శాలువాలతో సన్మానించి ప్రశంసించారు. కళాశాలలోని ఇద్దరు అధ్యాపకులు కలెక్టర్ చేతుల మీదుగా 'ఉత్తమ' అవార్డులు పొందడం ఎంతో అభినందనీయమని,ఇది కళాశాలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని పేర్కొన్నారు.గత నాలుగు సంవత్సరాల వరుసగా క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్.కళాశాల నుండి ఒక్కొక్కరికి జిల్లా, రాష్ట్రస్థాయి అవార్డులు రావడం చాలా గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

మైలవరంలో దారుణం .. తల్లిని చంపిన కొడుకు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): మైలవరం మండలం బాడవ గ్రామంలో దారుణం జరిగిది. కసాయి కొడుకు దాడిలో కన్న తల్లి మృతి చెందింది. ఈఘటన మైలవరం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం మైలవరం మండలం బాడవ గ్రామానికి చెందిన గర్నేపూడి రవి(35) మద్యానికి బానిసై పనికి వెళ్లకుండా ఇంటి వద్దే ఉంటున్నాడు. తల్లి గర్నేపూడి మహాలక్ష్మి(55) కొడుకును పనికి వెళలేదని అడిగినందుకు రోగలి బండతో దాడికి పాల్పడ్డాడు. గాయపడిన మహాలక్ష్మిని వెంటనే స్థానికులు ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న మైలవరం పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోసూరులో ఎమ్మెల్యేకు సమస్యతో స్వాగతం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం కోసూరులో ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా నిర్వహించిన సమీక్ష సమావేశంలో సమస్యలు స్వాగతం పలికాయి. ఆ సమస్యల పరిష్కారానికి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కే మస్తాన్, ఎంపీడీవో ఎన్. శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి ఎన్. శ్రీలక్ష్మి, మండల తెలుగుదేశం అధ్యక్ష కార్యదర్శులు లింగమనేని రామలింగేశ్వర రావు, వీరంకి తులసీదాస్, మాజీ ఎంపీపీ కి మంగమ్మ,నాయకులు మురారి శ్రీనివాసరావుగ్రామ శాఖ అధ్యక్షుడు దేవినేని రమేష్ లతోపాటుసచివాలయ సిబ్బంది పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

నూతన ఎక్సైజ్ బార్ పాలసీకి దరఖాస్తులు

విశాలాంధ్ర-గుడివాడ : నూతన ఎక్సైజ్ బార్ పాలసీకి దరఖాస్తులను ఆన్లైన్ ఆఫ్లైన్ లేదా హైబ్రిడ్ మోడల్ దరఖాస్తు చేసుకోవలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పి. సి.ఐ వెంకటరమణ తెలిపారు. బుధవారం స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నూతన ఎక్సైజ్ బార్ పాలసీలో భాగంగా 2025- 28 సంవత్సరాలకు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. గుడివాడ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని గుడివాడ టౌన్లో 10,బార్లు, 01, బార్ గౌడ కులస్తులకు కేటాయించడంతో మొత్తం 11 బార్లకు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చారన్నారు. దరఖాస్తుదారులు ఆన్లైన్ ఆఫ్లైన్లో లేదా హైబ్రిడ్ మోడల్ లో దరఖాస్తు చేసుకోవచ్చనన్నారు. ప్రతి దరఖాస్తుకు నాన్ రిఫండేబుల్ రుసుం కింద రూ. 5 లక్షలు, అప్లికేషన్ ఫీజు 10,000 చెల్లించాలన్నారు. ఒక బార్కి 4 అప్లికేషన్ తప్పనిసరిగా వస్తేనే డ్రా తీస్తారని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ ఈనెల 18వ తేదీ నుండి 28వ తేదీ వరకు 10 బార్లకు మాత్రమే స్వీకరిస్తారన్నారు. గౌడ కులస్తులకు చెందిన బార్ ఈనెల 29వ తేదీ వరకు స్వీకరించి 30వ తేదీన డ్రా తీసి బార్లు కేటాయిస్తారన్నారు. బార్లు ఉదయం 10 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు తీసుకోవచ్చున్నారు. ఆసక్తి గల అర్హులు దరఖాస్తు చేసుకోవలన్నారు.

నకిలీ పాస్ పుస్తకాలతో బ్యాంకు నుంచి రుణాలు

రుణాలు పొందిన రైతులు

విశాలాంధ్ర-కూచిపూడి : కృష్ణా జిల్లాలోనిమొవ్వ ఇండియన్ బ్యాంకు నుంచి ఐదుగురు రైతులు నకిలీపట్టాదార్ పాస్ పుస్తకాలను బ్యాంకులో తనఖాపెట్టి బ్యాంక్ అధికారులను మోసగించి వ్యవసాయ రుణం పొందారని, వారిపై బ్యాంకు అధికారులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసునమోదు చేసినట్లు కూచిపూడి ఎస్ఐ కేవన్ విశ్వనాథ్ పేర్కొన్నారు. బ్యాంకును మోసగించిన వారిపై మొవ్వ న్యాయస్థానం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ నాన్ బెయిలబుల్ వారెంట్(ఎన్.బి.డబ్ల్యు.) జారీ చేశారని, ఆ వ్యక్తుల ఆచూకీ తెలిసినవారు కూచిపూడి పోలీస్‌స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఫోన్ నెంబర్ 9440796473 కి తెలియపరచాలని కోరారు. ఈ సమాచారం తెలిపిన వారికి తగిన పారితోషం ఇస్తామని, అలాగే వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ప్రకటించారు. రుణాలు పొందిన వారి వివరాలివే.. దావు రంగారావు (తండ్రి) పున్నయ్యపేరుతో 99 వేల రూపాయలు, ఉప్పల వెంకట కోటేశ్వర్లు(తండ్రి) వెంకటేశ్వరరావు పేరుతో 81 వేల రూపాయలు, తోట (శ్రీహరి బాబు(తండ్రి) రాజారావు పేరుతో రూ.99 వేలు, దావుకృష్ణ(తండ్రి) పున్నయ్యపేరుతో రూ.90 వేలు, అడపాల కోటేశ్వరరావు(తండ్రి) రామారావుపేరుతో రూ.99 వేలు బ్యాంకు రుణాలను 2012-13 సంవత్సరాలలో నకిలీ పట్టాదారు పాసు పుస్తకాలను బ్యాంకులో తనఖా పెట్టిన వ్యక్తులపై కూచిపూడి పోలీసు స్టేషన్‌లో క్రైమ్ నెంబర్ 158/2018 యు /ఎస్ 420, 467, 468, 471 ఆర్/డబ్ల్యు 34 ఐపిసిగా కేసు నమోదైన విషయం వెల్లడించారు. సదరు పై ఫోటోలలోని వ్యక్తుల పేర్లు పైన తెలిపిన పేర్లై ఉండవచ్చు లేదా మరి ఏదైనా పేర్లను వారుకలిగి ఉండవచ్చునని పేర్కొంటూ పైన తెలిపిన వ్యక్తులను గుర్తించి సరైన ఊరు, పేరు ఆచూకీ తెలిస్తే కూచిపూడి పోలీస్‌స్టేషన్లో తెలియపరచాలని ఎస్ఐ కే ఎన్ విశ్వనాథ్ కోరారు.

దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిళ్లు పంపిణీ

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండలం కోసూరులో బొగ్గ వరపు వెంకటేశ్వరరావు,నిడుమోలు వెంకటేశ్వర్రావు లకు దివ్యాంగుల ఎలక్ట్రానిక్ ట్రై సైకిళ్ళను ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అంద చేశారు. మండల శాఖ అధ్యక్షుడు లింగమనేని రామ లింగేశ్వరరావు, గ్రామ శాఖ అధ్యక్షుడుదేవినేని రమేష్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

వరదలతో ఎంటి ప్రమాదం లేదు

నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : వరదలతో నగరంలో ఎలాంటి ప్రమాదం లేదని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. స్థానిక రామలింగేశ్వర నగర్, సాయిరాం కట్ పీసెస్ ప్రాంతం చివర గల రిటైనింగ్ వాల్ వద్ద వరద ముందస్తు చర్యల్లో భాగంగా చేసిన ఏర్పాట్లను బుధవారం కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం బ్యారేజ్ వద్ద, రెగ్యులేటర్ వద్ద ఇమ్యూనిటీ సెక్రటరీలు మూడు షిఫ్ట్‌ల్లో 24 గంటలు ఎప్పటికప్పుడు అక్కడున్న రీడింగ్‌పై నివేదిక సమర్పిస్తున్నారని, ప్రస్తుతం ప్రకాశం బ్యారేజ్ వద్ద కృష్ణానది ప్రవాహం కానీ, వెలగలేరు వద్ద బుడమేరు ప్రవాహం కానీ అదుపులోనే ఉన్నాయని తెలిపారు. అయినప్పటికీ వరద ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ప్రజల నివాస స్థలాల్లోకి నీరు చేరకుండా, పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటున్నారని, ఇంతకు ముందు 30హెచ్‌పీ సామర్థ్యం గల మోటార్ సామర్థ్యాన్ని 120 హెచ్‌పీ వరకు పెంచి ఎలాంటి ప్రమాదం జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కే.షమ్మీ, చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సామ్రాజ్యం, ఈస్ట ఎంఆర్‌ఓ రేవతి, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ వైష్ణవి మల్టీ స్పెషాల్టీ హాస్పిటల్ ప్రారంభం

విశాలాంధ్ర-ఏ కొండూరు : శ్రీ వైష్ణవి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఏ కొండూరు మండలం చీమలపాడు జాతీయ రహదారి వెంబడి నిర్మించారు ఈ హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఏ కొండూరు మండల తహశీల్దార్ కే లక్ష్మి బుధవారంపాల్గొని రిబ్బన్ కట్ చేసి హాస్పటల్ సముదాయ భవనాన్ని ఆమె ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆమె మాట్లాడుతూ ఈ మండలంలో అన్ని వసతులతో కూడిన మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ను ఏర్పాటుచేసిన శ్రీ వైష్ణవి హాస్పిటల్ మేనేజింగ్ చైర్మన్ డా. బి అమరేంద్ర నాగబాబు ను ఆమె అభినందించారు. అలానే తక్కువ ఫీజుతో నాణ్యమైన వైద్య సేవలను అందించాలని ఆమె సూచించారు. ఇదే కార్యక్రమంలో డా. బి అమరేంద్ర నాగబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చీమలపాడు గ్రామ సర్పంచ్ మోర్ల లక్ష్మీ సాంబశివరావు, జడ్పిటిసి భూక్య గనియ టిడిపి సీనియర్ నాయకులు గద్దె కృష్ణారెడ్డి టిడిపి మండల పార్టీ అధ్యక్షులు భరోతు పిక్లా నాయక్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు వేములకొండ సాంబశివరావు రాష్ట్ర గిరిజన నాయకులు బి. గోపిరాజు, భీమా నాయక్ మోర్ల తిరుపతిరావు బెజవాడ శంకర్, తో పాటు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

సమాన భవిష్యత్ అంటే సమాన అవకాశాలు

మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ

విశాలాంధ్ర - విజయవాడ (లబ్బీపేట) : సమాన భవిష్యత్ అంటే ప్రతి వ్యక్తికి, లింగంతో సంబంధం లేకుండా, అవకాశాలు, వనరులు, నాయకత్వ పాత్రలు అందుబాటులో ఉండే ప్రదేశమని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ వ్యాఖ్యానించారు. భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) ఇండియన్ ఉమెన్ నెట్‌వర్క్ (ఐడబ్ల్యుఎన్) ఆంధ్రప్రదేశ్ చాప్టర్ వార్షిక నాయకత్వసమావేశం విజయవాడలోని హోటల్ హయత్ ప్లేస్‌లో బుధవారం జరిగింది. "షేపింగ్ యాన్ ఈక్విటబుల్ ఫ్యూచర్ - లీడర్‌షిప్ విత్ బ్యాలెన్స్" అనే థీమ్‌తో జరిగిన ఈ కార్యక్ర మంలో ప్రభుత్వం, పరిశ్రమ, విద్యాసంస్థలు, పౌర సమాజం నుండి నాయకులు హాజరై, 2047లో దేశ శతాబ్ది వార్షికోత్సవ దార్శనికతకు అనుగుణంగా, సమ్మిళిత నాయకత్వం, లింగ సమానత్వం, స్థితిస్థాపక పని ప్రదేశాలను ప్రోత్సహించడానికి వ్యూహాలపై చర్చించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన రాయపతి శైలజ మాట్లాడుతూ, మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తోందన్నారు. సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా డిప్యూటీ పోలీసు కమిషనర్ కెజీవీ సరిత ప్రజా సేవలో నాయకత్వంపై కీలక ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో ఐడబ్ల్యుఎన్ రాష్ట్ర చైర్‌పర్సన్ చాందిని చందన, సదరన్ రీజియన్ డిప్యూటీ చైర్‌పర్సన్, ఒర్మా ఇండియా అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శివప్రియ బాలగోపాల్, సీఐఐ ఏపీ చైర్మన్ మురళీ కృష్ణ గన్నమణి, చెస్ గ్రాండ్ మాస్టర్ కోనేర హంపి, ఎఫ్టానిక్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ అన్వేష్ దాసరి, ఇండ్లాస్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ విశాల్ ఇండ్ల, మివి సహ వ్యవస్థాపకురాలు చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ మిధుల దేవభక్తుని, ఈజీ మై ట్రిప్ డాట్ కామ్ అధ్యక్షురాలు ప్రీతి సత్యనారాయణ, మాగ్నా ప్యాడ్స్ సృష్టికర్త వంశీవనమ తదితరులు పాల్గొన్నారు.

కలుపు నిర్మూలనతో చీడపీడలు అరికట్టాలి

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి మండలం యార్లగడ్డ, వెలివోలు గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.

సవరణ దస్తావేజు పోయినది

నా క్లయింట్ అయిన మొవ్వా జార్జి విజయేందర్‌రావు గారి కుమారుడు మొవ్వా విజయ భాను, పాత చెక్ పోస్టు సెంటర్, డోర్ నెం.74-17-6/1సి, పటమట, విజయవాడ-7 (ఆధార్ నెం.4832 4231 5719) వీరినుండి సంజాయిషీ పొంది, ఈ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ యొక్క స్థిరాస్తి సవరణ దస్తావేజు నెం.8498/2016రుకు తేది:28-12-2016 కు సంబంధించిన ఒరిజినల్ సవరణ దస్తావేజు ది:16-06-2025వ తేదీన రాత్రి 8.00 గంటల సమయంలో పటమట సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు నుండి సిద్ధార్థ కాలేజికి వస్తుండగా మార్గ మధ్యమున దస్తావేజు కవరుతో సహా పడిపోయినది. కావున యావన్మందికి తెలియజేయునది ఏమనగా సదరు సవరణ దస్తావేజు ఎవరికైనా దొరికినచో ఈ క్రింది తెలిపిన అడ్రసుకు తెచ్చిఇచ్చినయెడల తగిన బహుమతి ఇవ్వబడును. దుర్వినియోగం చేసిన యెడల శిక్షార్హులు అవుదురు.

తేది:20-8-2025
గన్నవరం

సి.హెచ్. అంజయ్య
నోటరి/న్యాయవాది
గన్నవరం, కృష్ణా జిల్లా
సెల్: 8985670762

ఉత్తమ ఉపాధి అధికారికి సత్కారం

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం పట్టణంకు చెందిన ఉపాధి అధికారి దేవరపల్లి విక్టర్ బాబుకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర చేతులమీదగా ప్రశంసా పత్రం అందుకున్న విక్టర్ బాబును బుధవారం గన్నవరం పంచాయతీ కార్యాలయంలో గన్నవరం ఎంఈఎఫ్ నాయకులు, సర్పంచి నిడమర్తి సౌజన్య, నాగేశ్వరావు సన్మానించారు. సర్పంచి సౌజన్య మాట్లాడుతూ విక్టర్ బాబు వృత్తి పరమైన అంశాలలో కాకుండా సామాజిక అంశాలలో వేగంగా స్పందిస్తూ సేవలు అందిం చ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ నియోజక వరద నాయకులు ఏసుబాబు, బిజెపి నాయకులు నిడమర్తి నాగేశ్వరావు, బోకినాల కోటేశ్వరవు, పాలిటెక్నిక్ కళాశాల వైసు ప్రిన్సిపాల్ వీ ఎలిషా, వెంకటేశ్వరవు, రాబర్ట్ జాన్సన్, లాం కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మెట్ల రామ్మోహన్‌రావుకి ఘన నివాళులు

విశాలాంధ్ర-పెడన : పెడన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, 6 వ వార్డు కౌన్సిలర్ కీర్తిశేషుడు దివంగత నేత మెట్ల రామ్మోహన్‌రావు 26వ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ ఛాంబర్ నందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నివాళులు అర్పించిన వారిలో రామ్మోహన్ రావు తనయుడు 17 వార్డు కౌన్సిలర్ మెట్ల గోపి ప్రసాద్, కోడూరు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

బుడమేరు అడ్డంకులన్నీ తొలగించండి : కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : బుడమేరుకు అడ్డున్న అడ్డంకులన్నీ తొలగించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా కమిషనర్ బుధవారం కృష్ణలంక, రామవరప్పాడు ఇన్నర్ రింగ్ రోడ్డు, బుడమేరు వంతెన, 33 తూములు, గుణదల గేటు, భరతమాత కాలనీ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా బుడమేరులో తీస్తున్న పూడికల్లో భాగంగా భరతమాత కాలనీలో లాంగ్ ప్రొక్లెయినర్‌తో తీస్తున్న వ్యర్థాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బుడమేరు కాలువ చిట్టచివరి వరకు ఎలాంటి అడ్డంకులు లేకుండా నీటి ప్రవాహం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సింధూర, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ దోమల దినోత్సవంపై అవగాహన

ప్రపంచ దోమల దినోత్సవం పురస్కరించుకొని బుధవారం జక్కంపూడి కమ్యూనిటీ హాల్ వద్ద డెంగీ, మలేరియా నివారణ అవగాహన ర్యాలీని నగరపాలక సంస్థ

కమిషనర్ ధ్యానచంద్ర జెండా ఊపి ప్రారంభించారు. అవగాహన కల్పించే కరపత్రాలు ఇంటింటికి పంపిణీ చేశారు. దోమల నివారణకు తీసుకునే చర్యలు, ఫ్రైడే డ్రైడే కార్యక్రమ ఆవశ్యకత, దృఢ సంకల్పంతో మలేరియా, డెంగ్యూ పారద్రోలతామని ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.యం.సుహాసిని, నగరపాలక సంస్థ సీఎంవోహెచ్ డాక్టర్ కె.అర్జునరావు, ఇన్చార్జి జోనల్ కమిషనర్, ఈఈ జె.శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, బయాలజిస్ట్ కామేశ్వరరావు, అధికారులు, సిబ్బంది,హెల్త్ అసిస్టెంట్లు, ఏ.ఎన్.ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గుర్తింపు కార్డు ఉంటేనే వీధిలో వ్యాపారానికి అనుమతి

గుర్తింపు కార్డు ఉంటేనే వీధిలో వ్యాపారం చేసుకునేందుకు అనుమతి ఉంటుందని కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. వీధి విక్రయదారులకు గుర్తింపు కార్డులు, వెండింగ్ సర్టిఫికెట్లు జారీ చేయాలని బుధవారం అధికారులను ఆదేశించారు. విజయవాడలోని మెప్మా రిసోర్స్ పర్సన్స్, వార్డు సంక్షేమాభివృద్ధి కార్యదర్శుల సర్వేలో పాల్గొన్న ప్రతి వీధి విక్రయదారులు గుర్తింపు కార్డు, వెండింగ్ సర్టిఫికెట్ పొందేందుకు రూ.200 చెల్లించాలని తెలిపారు. కమిషనర్ వీఎంసి టౌన్ వెండింగ్ కమిటీ పేరుతో ఉన్న ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ విజయవాడ బ్రాంచ్ ఖాతా నెంబర్. 010101000025 000 ఐఎఫ్ఎస్‌సీ కోడ్ 0000101కు జమచేసి చెల్లించి రసీదు, చలానా, కౌంటర్ ఫైల్‌లను, యూపీఐ ద్వారా పేమెంట్ చేసేవారు ఫోన్ స్క్రీన్ షాట్ ప్రింట్ కాపీలను వి.యం.సి కార్యాలయంలోని యు.సి.డి విభాగంలో సమర్పించాలని తెలిపారు.

జన సేవాదళ్ శిక్షణా శిభిరం ప్రారంభం

విశాలాంధ్ర- చల్లపల్లి : జనసేవాదళ్ శిక్షణా శిభిరాన్ని చల్లపల్లిలోని సీఆర్ వికాస కేంద్రంలో బుధవారం జన సేవా దళ్ కృష్ణా జిల్లా కామాండర్ అడ్డాడ ప్రసాద్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేవా దళ్ భారత కమ్యూనిస్టు పార్టీ అంతర్గత విభాగంగా పనిచేస్తుందని తెలిపారు. సీపీఐ జాతీయ నాయకులు కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రారంభమై ఆనాడు యువతకు శిక్షణ ఇచ్చారని అన్నారు. ఆనాడు ప్రారంభించిన జనసేవా దళ్ నాటి నుండి నేటి వరకు పార్టీ నిర్వహించే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేయడానికి కీలకపాత్ర పోషిస్తుందన్నారు. సమాజంలో పేరుకుపోయిన కుల, మత తత్వాలకు వ్యతిరేకంగా జనసేవా దళ్ పనిచేస్తుందని ఆయన తెలిపారు. అనేక సామాజిక సేవా కార్యక్రమాలలో తన వంతు పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలకు ఆపన్న హస్తం అందించడంలో జనసేన దళ్ వలంటీర్లు ముందు వరుసలో ఉంటారని తెలిపారు. శిక్షణ పొందిన వలంటీర్లు ఒంగోలులో జరిగే సీపీఐ రాష్ట్ర మహాసభలలో నిర్వహించే కవాతులో పాల్గొం టారని అడ్డాడ ప్రసాద్‌బాబు వివరించారు. వలంటీర్లకు సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ పెయ్యల వెంకటేశ్వరరావు శిక్షణనిచ్చారు.

సిద్ధాంతాల కోసం పనిచేసిన మాచిపోయిన

విశాలాంధ్ర-తిరువూరు: నిబద్ధతగా, నీతి, నిజాయితీగా ఉంటూ కడవరకు తనునమ్మిన కమ్యూనిస్ట్ సిద్ధాంతంగా కోసం పనిచేసిన మాచిబోయిన లక్ష్మీ నారాయణ జీవితం ఆదర్శమైందని సీపీఎం రాష్ట్ర నాయకులు బి.ఆర్.తులసీరావు కొనియాడారు. సీపీఎం సీనియర్ కార్యకర్త, ఆదర్శ కమ్యూనిస్టు లక్ష్మీనారాయణ సంతాప సభ సిపిఎం తిరువూరు పట్టణ కార్యదర్శి మేకల నాగేంద్రప్రసాద్ అధ్యక్షతన షాదీ ఖానా కళ్యాణ మండపంలో బుధవారం నిర్వహించారు. ముందుగా లక్ష్మీ నారాయణ చిత్రపటానికి సీనియర్ నాయకులు గుల్లపల్లి వెంకటరత్నం, సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తూము కృష్ణయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రజానాట్య మండలి కళాకారులు అమర వీరుల విప్లవ గేయాలు ఆలపించారు. రాజకీయ నిబద్ధత నేటి రాజకీయాల్లో లేదని సీపీఐ తిరువూరు నియోజకవర్గ కార్యదర్శి ఎస్‌కె నాగుల్‌మీరా అన్నారు. నేటితరం కమ్యూనిస్టులకి కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు, సుంకర వీరభద్రరావు వంటి నాయకులను ఆదర్శంగా తీసుకొని నేటి రాజకీయాల్లో ముందుకు సాగాలని సీనియర్ సిటిజన్ పసుపులేటి వెంకయ్య పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లెపాటి శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు చిలుకూరు వెంకటేశ్వరరావు, సీపీఐ తిరువూరు పట్టణ కార్యదర్శి మాలపాటిఉదయ్, సీపీఎం సీనియర్ నాయకులు సానికొమ్ము నాగేశ్వరరెడ్డి, ఐద్వా నాయకులు ఎస్.కుమారి, లక్ష్మి నారాయణ కుమార్తెలు పాల్గొన్నారు.

పురస్కార గ్రహీతలకు సన్మాన సభ

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండల అభివృద్ధి అధికారి విమాదేవి, డిప్యూటీ మండల అభివృద్ధి అధికారి వంగా శ్రీనివాస్ ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డు పుచ్చుకున్న సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది, శాలువాలతో పూలమాలలతో బుధవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెదపారుపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ శ్రావిక, సూపర్వైజర్లు అంకిరెడ్డి, చంద్రశేఖర రావు, ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ బేగం, జూనియర్ అసిస్టెంట్ స్వరూప్, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ టిపి రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

వరిలో సమయానుకూల జాగ్రత్తలు అవసరం

విశాలాంధ్ర, ఉయ్యూరు : ప్రస్తుత కాలంలో వర్షాలకు కృష్ణా జిల్లాలోని వివిధ దశల్లో ఉన్న వరి పంటలో రైతులు తగు సమయానుకూల జాగ్రత్తలు చేపట్టాలని కృషి విజ్ఞాన కేంద్రం, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. డి. సుధా రాణి తెలిపారు. బుధవారం మండలంలోని ఉయ్యూరు, కడవకొల్లు, ఎగినపాడు గ్రామాలలో శాస్త్రవేత్తల బృందం క్షేత్ర సందర్శనలు చేశారు. పిలకల దశలో సాధారణ రకాలు 5 రోజుల వరకు నీట మునిగినా బతికే అవకాశం ఉంది. పిలకల దశలో వరి పంట మునిగితే నీరు బయటకు తీసిన తరువాత ఎకరానికి 20 కిలోల యూరియా20 కిలోల పోటాష్ అదనంగా వేసుకోవాలి. ఈ కార్యక్రమంలో చెరుకు పరిశోధనా స్థానం శాస్త్రవేత్త భాస్కర్ రెడ్డి, కెవికే శాస్త్రవేత్తలు రేవతి, నవీన్, వ్యవసాయ అధికారిణి నిస్సీ గ్రేస్, విఏఏ సాయి కిరణ్, ప్రియం వధ మరియు రైతులు పాల్గొన్నారు.

సహకార సంఘ ఛైర్మన్లు రైతులకు అండగా ఉండాలి : మండలి

విశాలాంధ్ర-చల్లపల్లి : నూతనంగా ఎన్నికైన సహకార సంఘ ఛైర్మన్లు రైతులకు అండగా ఉండాలని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. బుధవారం చల్లపల్లి మండలం మాజేరు పీఏసీఎస్ కార్యాలయంలో సొసైటీ నూతన అధ్యక్షులు తిరుమలశెట్టి బాల నాగేశ్వరరావు, త్రిసభ్య కమిటీ సభ్యులు తిరుమలశెట్టి నాగ రాజశేఖర్, యార్లగడ్డ శ్రీ రామ చంద్ర మూర్తి ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారిని మండలి వెంకట్రామ్ ఘనంగా సత్కరించారు. అనంతరం వెంకట్రామ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వ్యవసాయ రంగ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తోందని, వ్యవసాయ రంగానికి అనుబంధమైన సహకార సంఘ ఛైర్మన్లు రైతులకు అండగా ఉండాలని సూచించారు. జనసేన లీగల్ సెల్ నాయకులు రాయపూడి వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ చిలకలపూడి పాపారావు, ఏఎంసీ ఛైర్మన్ తోట కనకదుర్గ, సర్పంచ్ కళ్లేపల్లి లక్ష్మి, ఎంపిటీసీ కుమార రాజా, జనసేన మండల అధ్యక్షులు విమల్ కృష్ణ, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తుంగల మురళీ, చల్లపల్లి, కొత్తపాలెం సహకార సంఘాల ఛైర్మన్లు బొందలపాటి వీరబాబు, పూషడపు రత్న గోపాల్, కొడాలి మార్కెట్ యాడ్ డైరెక్టర్ వర్ష, జనసేన గ్రామ అధ్యక్షులు నాగరాజు, సందూరి రాజేంద్ర మాజేరు సహకార సంఘ సీఈఓ ఎస్ ఎస్ చక్రపాణి రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పెదముత్తేవిలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర, కూచిపూడి : మువ్వ మండలం పెదముత్తేవిలో బుధవారం పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. తోడేటిఅగ్గి రాముడుకు రూ.20,524 చెక్కును, దాసరి లోకేష్‌కు రూ.26,218 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లింగమనేని రామలింగేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక స్వావలంభన సాధనపై పరిశీలన

విశాలాంధ్ర, విస్సన్నపేట టౌన్: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న డ్వాక్రా సంఘాలు రుణ సదుపాయం ఆధారంగా చేపట్టిన ఉత్పత్తులు, వాటి ద్వారా సాధించిన ఆర్థిక స్వావలంభన, పురోగతిపై కేంద్రప్రభుత్వ ప్రతినిధుల బృందం బుధవారం విస్సన్నపేటలో పరిశీలన చేశారు. స్థానిక వెలుగు కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విస్సన్నపేట, రెడ్డిగూడెం మండలాలకు చెందిన పలువురు డ్వాక్రా మహిళలు వారు రూపొందించి, విక్రయాలు చేస్తున్న ఉత్పత్తులు, వాటి ద్వారా వస్తున్న ఆదాయ, వ్యయాలను వివరించారు. తమ సంఘాలు మరింత బలోపేతం కావాలంటే ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, వాటి సాధ్యాసాధ్యాలపై చర్చించారు. కార్యక్రమంలో సీఎంవో ద్వారా కేంద్రం నుంచి వచ్చిన బృందం సభ్యులు రబ్బానీ, పర్వీనా తదితరులు ఉండగా, కార్యక్రమంలో సెర్ప్ ప్రతినిధులు భారతి, పావనజ్యోతి, శోభారాణి, విన్సెంట్‌కుమార్, జిల్లా ప్రాజక్టు మేనేజర్ శ్రీనివాసరావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు నాదెళ్ల నాగమణి, విస్సన్నపేట, రెడ్డిగూడెం ఏపీఎంలు జమలయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చల్లపల్లిలో రాజీవ్ గాంధీ జయంతి

విశాలాంధ్ర-చల్లపల్లి : భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 81వ జయంతిని చల్లపల్లిలోబుధవారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ కాంగ్రెస్ నేత మీర్ రిజ్వాన్ ఆధ్వర్యంలో రాజీవ్ విగ్రహానికి నేతలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నేతలు కొండేటి భాస్కరరావు, కలతోటి సాల్మన్ రాజు, చల్లపల్లి వెంకటేశ్వరరావు, చోడాబత్తిన ఆదినారాయణ, జి.వి.తాతారావు, వేముల అంకంబొట్లు, కనికిశెట్టి సుబ్బారావు, సయ్యద్ భాషా, అబ్దుల్ ముజీబ్, సయ్యద్ హుస్సేన్, విశ్రాంత ఈవోఆర్డీ దాసి సీతారామరాజు, ఉప్పల సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-గుడివాడ : పేదలకు కనీస ఆరోగ్య సేవలు అందించకుండా ఆరోగ్య శ్రీ పథకాన్ని తుంగలో తొక్కిన ప్రభుత్వం వైకాపా అయితే పేదల ఆరోగ్యం మెరుగు పరచడానికి నిరంతరం శ్రమిస్తున్నది కూటమి ప్రభుత్వం అని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మంగళవారం రాత్రి ఏలూరు రోడ్డులోని ప్రజా వేదిక కార్యాలయంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో 37 మందికి రూ.20,42,048 లక్షల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావుతో కలసి ఎమ్మెల్యే రాము బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద వర్గాల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, నందివాడ మండలం టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ స్టేడియం కమిటీకి ఉత్తమ అవార్డు

స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి

విశాలాంధ్ర-గుడివాడ : కృష్ణాజిల్లా స్థాయిలో యోగాంధ్ర కార్యక్రమంలో ఘనంగా నిర్వహించినందుకు ఎన్టీఆర్ స్టేడియంలో కమిటి సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు రావడం అభినందనీయమని ఎన్టీఆర్ స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో స్టేడియం కమిటి సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్‌తో కలసి ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాస రావు మాట్లాడుతూ 41 సంవత్సరాల స్టేడియం చరిత్రలో ఉత్తమ అవార్డును పొందలేదన్నారు. నేటి స్టేడియం కమిటి స్టేడియంలో జిల్లా స్థాయిలో 6వేల మందితో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించినందుకు స్వాతంత్ర దినోత్సవం రోజును స్టేడియం కమిటికి ఉత్తమ అవార్డు రావడం జరిగిందన్నారు.

క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని కూచిపూడి ఆరోగ్య ఉప కేంద్రంలోఅడ్వాన్స్ మొబైల్ డయాగ్నస్టిక్ యూనిట్ మొబైల్ బస్ ద్వారా బుధవారంక్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలునిర్వహించారు ఈ కార్యక్రమాన్ని మొవ్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ సిహెచ్ రాజేశ్వరి ఆధ్వర్యంలో గైనకాలజిస్ట్ డాక్టర్ మెహనాజ్, రేడియాలజిస్ట్ డాక్టర్ ఎం బాలచంద్ర ,ఎక్సేటెక్నీషియన్ ఎం ప్రభాకర్ రావు,ల్యాబ్ టెక్నీషియన్ జి రంజిత్ కుమార్ తదితరులతో పాటు పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కాలేజీ విద్యార్థులు పాల్గొని మామోగ్రఫీ ,అల్ట్రాసౌండ్ స్కానింగ్, బ్రెస్ట్ క్యాన్సర్ మొదలైన పరీక్షలు 58 మందికిచేశారు.ఈ పరీక్షలకు హెల్త్ సూపర్వైజర్ బి విజయ్ కుమార్ ,హెల్త్ అసిస్టెంట్ కె రామాంజనేయులు, సిహెచ్‌ఓ కే దివ్య, ఏఎన్ఎం జి.సమిత ఆశా కార్యకర్తలు సహకరించారు.

పింఛన్ల పునఃపరిశీలనకు దరఖాస్తులు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలో రద్దయిన దివ్యాంగుల పెన్షన్ల పునపరిశీలనకై అధికారులు బుధవారం నుంచి లబ్ధిదారుల దరఖాస్తులు తీసుకుంటున్నారు. ఎంపీడీవో కార్యాలయంలో మొవ్వ మండల అభివృద్ధి అధికారి ఎన్ శ్రీనివాసరావు పింఛన్లు తొలగిన లబ్ధిదారుల నుంచి సదరంసర్టిఫికెట్లు,ఆధార్ కార్డు, రేషన్ కార్డు, సచివాలయ సిబ్బంది ఇచ్చిన నోటీసు, లిఖిత పూర్వక దరఖాస్తును తీసుకుంటున్నారు.

ఉపాధ్యాయుడుగా మారిన పల్నాడు కలెక్టర్

విశాలాంధ్ర-దాచేపల్లి : పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, డీఈఓ చంద్రకళ బుధవారం దాచేపల్లి వచ్చారు. నగర పంచాయతీ పరిధిలోని 15వ వార్డు రామ్ నగర్ లో ప్రాథమిక పాఠశాలతో పాటు స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. వాటి నిర్వహణ, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల పనితీరు, మధ్యాహ్న భోజన పథకం అమలు తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం వండి పెడుతున్నారా లేదా అని ఆరా తీశారు. తరగతి గదులను పరిశీలించారు. ఆ తర్వాత ఉపాధ్యాయుడుగా మారిన కలెక్టర్ విద్యార్థులకు పాఠాలు బోధించారు. రికార్డులను పరిశీలించారు. మెరుగైన విద్యను అందించాలని ఆదేశించారు. ఎంఈఓ పినాక పాణి, ప్రిన్సిపాల్స్ రవికుమార్, తోట అరుణ, ప్రధానో పాధ్యాయులు సాంబయ్య, శంకర శెట్టి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలు ఉన్నారు.

జీవన ఎరువులతో అధిక దిగుబడులు

విశాలాంధ్ర-పొన్నూరు: పొన్నూరు మండలం వడ్డీముక్కల, ఆలూరు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బయోలాజికల్ కంట్రోల్ ల్యాబ్ గుంటూరు ఏడీఏ సునీత, పొన్నూరు సబ్ డివిజన్ ఏడీఏ రామకోటేశ్వరి మాట్లాడుతూ రైతులందరూ రసాయనిక ఎరువులు వినియోగం తగ్గించుకొని జీవన ఎరువులైన (పీఎస్‌బీ) పాస్పరస్ సాల్యుబు లైజింగ్ బ్యాక్టీరియాను వినియోగించాలని సూచించారు. పొలంలో కరగని రూపంలో ఉన్న భాస్వరంను కరిగించి పంటకు తీసుకునే రూపంలోకి తెస్తుందని దీనివల్ల ఎస్ఎస్‌పీ, డీఏపీ, ఎరువుల వాడకం తగ్గించుకోవచ్చని తెలిపారు. ఒక బస్తా డీఏపీ ఖరీదు రూ.1350కి బదులు రూ.150లకు కొని పెట్టుబడి తగ్గించుకోవచ్చని అలాగే సుడోమోనాస్ జీవ శిలీంధ్ర నాశిని వరి పంటలో వచ్చు అగ్గి తెగులు ఆకు ఎండు తెగులు బ్యాక్టీరియా లీఫ్ బ్లైట్‌లను సమర్థవంతంగా అరికట్టవచ్చని తద్వారా పురుగుమందులు వినియోగం కూడా తగ్గించుకోవచ్చని సూచించారు. పొన్నూరు ఏడీఏ మాట్లా డుతూ రైతులందరూ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ ఎమౌంట్ పడని వారు వారి ఆధార్ కార్డులు పొలం పాస్ పుస్తకాలు తీసుకొని వెళ్లి బ్యాంకుకు వెళ్లి లింక్ చేయించుకోవాలని లేదా పోస్టాఫీసులో ఎకౌంటు ఓపెన్ చేసుకున్నట్లయితే వెంటనే సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు.వీఏఏ పి.ప్రసాద్, ఎంపీఈఓ ఎస్.సురేష్‌బాబు, రైతులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల పరిధిలోని పెదపాలెం సబ్ స్టేషన్ నందు కొత్త లైన్స్ ఏర్పాటు కొరకు రేవేంద్రపాడు ఫీడర్ గొడవర్రు ఫీడర్ మీద విద్యుత్తు నిలిపి వేయబడునని దుగ్గిరాల మండల విద్యుత్ అధి కారి తెలిపారు. తుమ్మపూడి, గొడవర్రు, రేవేంద్ర పాడు, పేద కొండూరు, వీర్లపాలెం గ్రామాలకు విద్యుత్ సరఫ రాను ఉదయం 8 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు గురువారం నిలిపివేయబడునని ఏఈఓ ప్రకట నలో తెలిపారు. గ్రామాల ప్రజలు రైతులు సహకరించా లని మండల విద్యుత్ అధికారి కోరారు.

సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర- తెనాలి : భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ రాష్ట్ర 28వ మహాసభలు జయ ప్రదం చేయాలని సీపీఐ నియోజవర్గ కార్య దర్శి చెరుకుమల్లి సింగారావు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా గాంధీనగర్ సీపీఐ కార్యాలయంలో రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్స్ కరపత్రాలను ఆవిష్కరించారు. సింగారావు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26 నాటికి భారతదేశంలో 100 సంవత్స రాలు పూర్తి చేసుకున్న మొట్టమొదటి పార్టీ సీపీఐ పార్టీ అన్నారు. ఈ మహాసభలో రాష్ట్ర అభివృద్ధి గురించి చర్చించి మంచి నిర్ణయాలు తీసుకుంటారని ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయా లని కోరారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారం లోకి వచ్చినప్పటి నుండి పేదవాడికి రాష్ట్రం లో భద్రత లేదన్నారు. అమరావతి నిర్మాణం శంకుస్థాపనకే పరిమితం చేశారని, తల్లికి వందనం పథకాన్ని పూర్తిస్థాయిలో ఇవ్వ లేదని, పెట్రోల్, గ్యాస్, డీజిల్, నిత్యావసరసరుకులు ఆకాశాన్ని అంటే విధంగా ఉన్నాయన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణను పూర్తిగా వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. కార్మికులు, పార్టీ శ్రేణులు, విద్యార్థులు యువజనులు మేధావులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్ర మంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి తుంగ బాలస్వామి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం వెంకటేష్, గండు శివ, బొల్లిముంత ప్రసాద్, కె.శ్రీనివాస్, ప్రణీత్, సాయి పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-పెదకాకాని: భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో బుధ వారం సీపీఐ 28వ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని గోడ పత్రిక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పొన్నూరు నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 20నుంచి 25వ తేదీ వరకు సీపీఐ రాష్ట్ర మహాసభలు ఒంగో లులో జరుగుతున్నాయని, ఈ సంద ర్భంగా 23వ తేదీ ఒంగోలులో భారీ ప్రదర్శన అనంతరం బహిరంగ సభ నిర్వహించబడుతుంద న్నారు. 24, 25 తేదీలలో ప్రతినిధుల మహాసభ జరుగుతుందని ఈ మహా సభలకు పొన్నూరు నియోజకవర్గం లోని సీపీఐ కార్యకర్తలు, సానుభూతి పరులు వేలా దిగా పాల్గొని విజయ వంతం చేయా లని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి, పొన్నూరు నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు కేతినేని అగస్టీన్, దర్శి లింగారావు, రామిశెట్టి శ్రీనివాస రావు, గొడ్డంటి రమణ కుమార్, బట్టు నాగేశ్వరరావు, కిషోర్, సీహెచ్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ యార్డులో పశువుల సంత ఏర్పాటు చేయాలి

- మంత్రికి యార్డు ఛైర్మన్ మొండితోక రాణి వినతి

విశాలాంధ్ర-రొంపిచర్ల : స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో పశువుల సంత ఏర్పాటు చేయాలని వ్యవ సాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడుకి వినతిపత్రం అంద జేసినట్లు యార్డు ఛైర్మన్ మొండితోక రాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నరసరావుపేటలో రెండు రోజుల క్రితం జరిగిన నరసరావుపేట, రొంపిచర్ల వ్యవ సాయ మార్కెట్ యార్డుల నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు హాజరయ్యారని అన్నారు. తాను వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం యార్డులో నెలకొన్న సమస్యలు గురించి వివరించటం జరిగిందని అన్నారు. తాను అందజేసిన వినతిపత్రంపై మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్‌గా తన నియామకానికి సహకరించిన నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబుకు, టీడీపీ నాయకులకు, ప్రమాణ స్వీకార కార్యక్రమం విజయవంతం చేసిన వారందరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు. యార్డ్ ఛైర్మన్‌గా రైతులకు నిత్యం అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మొండితోక రామారావు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉమ్మడి గుంటూరు జిల్లా సీనియర్ సాఫ్ట్ బాల్ సెలక్షన్స్‌లో ముగ్గురు విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర-రొంపిచర్ల : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఉమ్మడి గుంటూరు జిల్లా సీనియర్ సాఫ్ట్ బాల్‌కు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు బియం సుభానీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సత్తెనపల్లి మండలం కొమెరపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఉమ్మడి గుంటూరు జిల్లా సీనియర్ సాఫ్ట్ బాల్ సెలక్షన్స్‌లో పాఠశాలకు చెందిన పి.చంద్రిక(9వతరగతి), వి.శ్రీదేవి (8వతరగతి), బి.శ్రీలక్ష్మీ (9వ తరగతి) ఎంపికయ్యారన్నారు. వీరు త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి సీనియర్ సాఫ్ట్ బాల్ పోటీల్లో ఉమ్మడి గుంటూరు జిల్లా తరపున పాల్గొంటారని అన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా సీనియర్ సాఫ్ట్ బాల్ సెలక్షన్స్‌లో ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యా యులు బీఎం సుభానీ, వ్యాయామ ఉపాధ్యాయులు సైదయ్య, పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ యిట్టె ఏడుకొండలు, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, పూర్వ విద్యార్థులు అభినందించారు.

ప్రముఖ విద్యావేత్త ఎం.శివరామ్ కన్నుమూత

విశాలాంధ్ర-తాడేపల్లి: ప్రముఖవిద్యావేత్త ఎం.శివరామ్ (84) బుధవారం కన్నుమూశారు. అందరిచే తాత అని ఆప్యాయంగా పిలవబడే శివరాం, జిడ్డు కృష్ణమూర్తి అనుయాయులు. వారితో కలిసి కొద్దిరోజులు రిషివ్యాలీ స్కూల్లో పనిచేశారు. జిడ్డు కృష్ణమూర్తి తత్వాన్ని వ్యాప్తి చేయుట కోసం పరితపించారు. అరవిందతో ఆయనకు 25 సంవత్సరాల అనుబంధం ఉంది. అరవింద ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో పాటు మరెందరో అధ్యాపకులకు మార్గ నిర్దేశం చేసి వారి ఎదుగుదలకు ఎంతగానో దోహద పడ్డారు. ఆయ నకు పిల్లలపై మిక్కిలి మక్కువ, ప్రతిరోజూ వారితో కొంత సమయం గడిపేవారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ బుధవారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. వారి పార్థివ దేహం సందర్శనార్థం కుంచనపల్లి అరవింద పాఠశాల ఆవరణలో ఉంచడం జరిగింది. గురువారం ఉదయం 9 గంటల వరకు ఉంచబడును. వారి దేహాన్ని ఏలూరు అల్లూరి సీతారామరాజు అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వారికి అందిస్తున్నట్లు వారి కుటుంబసభ్యులు తెలిపారు.

దోమల నియంత్రణతో వ్యాధుల నివారణ



విశాలాంధ్ర-చిలకలూరిపేట: దోమల నివారణతో వ్యాధులను నివారించవచ్చని మలేరియా సబ్ యూనిట్ అధికారి ఆర్‌సీహెచ్ నారాయణ చెప్పారు. ప్రపంచ దోమల నివారణ దినాన్ని పురస్కరి ంచుకొని పట్టణంలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ల వద్ద అవగాహన సదస్సులు, ర్యాలీ బుధ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ దోమల వలన మలేరియా, డెంగీ, చికెన్ గున్యా, బోధకాలు వంటి వ్యాధులు సంక్రమించే అవకాశం ఉంటుం దన్నారు. వీటి నివారణకు ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్య క్రమంలో సూపర్‌వైజర్లు సుభాని, శివయ్య, కోటేశ్వరరావు, జిలాని, పీర్, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఆటో, ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న కారు

- ఒకరు మృతి.. ఐదుగురికి గాయాలు



విశాలాంధ్ర-దాచేపల్లి: ఓ కారు అదుపు తప్పి ఆటోతో పాటు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఘటన బుధవారం నగర పంచాయతీ పరిధిలోని నడికూడి మూలమలుపు వద్ద జరిగింది. ఇందులో ఒకరు మృతి చెందగా, మరో ఐదుగురికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరా లిలా ఉన్నాయి. మిర్యాలగూడ వైపు నుంచి ఓ కారు అతి వేగంగా దాచేపల్లి వస్తోంది. అయితే నడికూడి మూల మలుపు వద్ద అదుపు తప్పిన ఆ కారు ఆటోతో పాటు ద్విచక్ర వాహనాన్ని కూడా ఢీకొంది. ఇందులో ఒకరు మృతి చెందగా, మరో ఐదు గురు వ్యక్తులకు గాయాల య్యాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

కరెంట్ తీగ తగిలి గేదె మృతి

విశాలాంధ్ర- తుళ్లూరు : తుళ్లూరు మండలంలోని దొండపాడు గ్రామంలో బుధవారం విషాదం చోటు చేసుకుంది. దొండపాడు నుంచి తుళ్లూరు వెళ్లే రహదారి పక్కన చెరువుగట్టు సమీపంలో కరెంట్ తీగ తెగి పడటంతో ఒక గేదె మృత్యువాత పడింది. స్థానిక దళిత వాడకు చెందిన బెజ్జం భాస్కరరావు యాజమాన్య ంలో ఉన్న ఎనిమిది నెలల చూడి గేదె విద్యుత్ షాక్‌తో అక్కడికక్కడే చనిపోయింది. గేదె మార్కెట్ విలువ సుమారు రూ.1 లక్ష నుంచి రూ.1.20 లక్షల వరకు ఉంటుందని బాధితుడు భాస్కరరావు వాపోయాడు. అధికారులు ఈ ఘటనపై స్పందించి, రైతుకు తగిన పరిహారం చెల్లించాలంటూ విజ్ఞప్తి చేస్తున్నారు.

అసత్య ప్రచారాలు మానుకోవాలి

విశాలాంధ్ర-తాడికొండ : రాజధాని అమరావతి నిర్మాణంపై అసత్య ప్రచారాలు మానుకోవాలని స్థానిక శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ కోరారు. నియోజకవర్గ కేంద్రమైన తాడికొండలోని సొసైటీ అధ్యక్షులుగా ఎన్నికైన గోగినేని శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారోత్సవానికి బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో శ్రావణ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై వైసీపీ నేతలు బురదజల్లే కార్యక్రమాన్ని మానుకోవాలని సూచించారు. అమరావతిలో రాజధాని నిర్మాణానికి గతంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సైతం సపోర్ట్ చేశారని గుర్తుచేశారు. రాజధాని ఎక్కడ మునిగిపోతుందో చూపించాలని సవాల్ విసిరారు. రూ.52 వేల కోట్లతో రాజధాని నిర్మాణ పనులు జరుగుతుంటే వైసీపీకి కనిపించలేదా అంటూ మండిపడ్డారు. గత టీడీపీ ప్రభుత్వ హయంలో కొండవీటి వాగు అభివృద్ధికి రూ.13.60కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. వరదల సమయంలో పంట భూములు ముంపుకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. నీరుకొండ, కిష్టాయపాలెంలో రిజర్వాయర్లను ఏర్పాటు చేస్తామన్నారు. పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందన్నారు. తాను ఎక్కడ అవినీతికి పాల్పడలేదని తనపై వైసీపీ చేస్తున్న విమర్శలు మానుకోవాలని, ఏనుగు పోతుంటే కుక్కలు మొరుగుతాయని వాటిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని కొట్టి పారేశారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు, జీడీసీసీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, డైరెక్టర్లు సాతాయి చందు, షేక్ సైపుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నేత అంబటిపై అక్రమ కేసు దారుణం

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణపై అక్రమంగా కేసులు బనాయించడం దారుణమని జిల్లా వైసీపీ ఉపాధ్యక్షురాలు డాక్టర్ ఎన్.రూత్ రాణి ఆరోపించారు. బుధవారం పొన్నూరు పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం వలన వేలాది పంట పొలాలు ముంపుకు గురైన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కొండవీటి వాగులో చేరిన నీరు నాలుగు వాగులు ప్రతిష్ట లేకపోవడంతో అధిక వర్షంతో పొంగిపొర్లి గుంటూరు ఛానల్లో ప్రవేశించి పొన్నూరు నియోజకవర్గంలో వేలాది ఎకరాలు నీట మునిగాయని ఆమె పేర్కొన్నారు. తక్షణమే రైతులకు రూ.10 వేలు ఇచ్చి ఆదుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వం వరద ప్రవాహాన్ని అడ్డుకోలేక ప్రతిపక్ష వైసీపీపై బురదజల్లే ప్రయత్నం చేయటంతో పాటు నాయకులపై కేసులు బనాయించటం దారుణమని అన్నారు. పొన్నూరు నియోజకవర్గంలో ఆరుసార్లు గెలిచిన ఎమ్మెల్యే ధూళిపాళ్ల బకింగ్ హమ్ కెనాల్‌పై వంతెన నిర్మించకపోవడం చేతకానితనమా? అని అన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకూ వైసీపీ పోరాడుతుందని ఆమె అన్నారు. కార్యక్రమంలో షేక్ నాజర్, అందేటి వెంకటసుబ్బయ్య, రుద్రపాటి ఆదిశేషు, కూచిపూడి మరియరాణి, రమేష్, గోపి, ఇమ్మానుయేల్, మూర్తి రాజు, మామిళ్ళపల్లి మోహన్‌రావు, దానమ్మ, రేగులగడ్డ రాజేష్ పాల్గొన్నారు.

చేనేత నాయకులు చిమ్మన, అందేలకు ఘన నివాళులు

విశాలాంధ్ర-మంగళగిరి : చిమ్మన నాగభూషణం (15వ వర్ధంతి), అందే నరసింహారావుల (9వ వర్ధంతి) సందర్భంగా మంగళగిరి పట్టణంలోని వేములపల్లి శ్రీకృష్ణ భవన్ ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ వర్ధంతి కార్యక్రమానికి చేనేత సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దొడ్డి ఈశ్వరరావు అధ్యక్షత వహిం చారు. ముందుగా చిమ్మన నాగ భూషణం చిత్ర పటానికిసీపీఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, అందే నరసింహారావు చిత్రపటానికి ఆంధ్రప్రదేశ్ చేనేతకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తూరి మోహనరావులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంగళగిరి పట్టణంలో ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యా లయంలో బుధవారం విశాలాంధ్ర మాజీ విలేఖరి, చేనేత నాయకులు, చైతన్య గంగా బిరుదాంకితులు చిమ్మన నాగ భూషణం, అలాగే రచయిత, దర్శకుడు, పట్టణ మాజీ కార్యదర్శిగా, చేనేత సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అందే నరసింహారావులు పలువురు చేనేత నాయకులు ఘనంగా నివాళులర్పించి వారు చేసిన సేవలను, కొనియాడారు. చిమ్మన, అందే ప్రజల మనసుల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారు. చేనేత కార్మికుల సమస్యల కోసం నిరంతరం పోరాడే వారిని అన్నారు. వారి స్ఫూర్తితో రానున్న కాలంలో చేనేత కార్మికుల సమస్యల పరి ష్కారానికై ఉద్యమించాలని వారు పిలుపు నిచ్చారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గజవల్లి వెంకటకృష్ణారావు, నియోజకవర్గ అధ్యక్షులు బత్తుల గిరి, ఏఐటీయూసీ నియో జకవర్గ కార్యదర్శి చిన్ని సత్యనారాయణ, అందే శ్రీనివాసరావు, బొడ్డు ఉమా మహేశ్వరరావు, వెనిగళ్ళ సాంబశివరావు, గంజి శ్రీనివాసరావు, పి.సాంబశివరావు, శిరందాసు సాంబశివరావు, నందం సుబ్రహ్మణ్యం, బండి నాగేంద్రరావు, వల్లభాపురం నాగేశ్వరరావు, తాడిబోయిన నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్‌లు నిర్మించండి

- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటికి ఎమ్మెల్యే నసీర్ వినతి

విశాలాంధ్ర-గుంటూరుకలెక్టరేట్: గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రతి సమస్యకూ శాశ్వత పరిష్కారం దిశగా ఎమ్మెల్యే నసీర్ తీవ్ర కృషి చేస్తున్నారు. దశాబ్దాలుగా ఈ ప్రాంత ప్రజలను వేధిస్తోన్న మురుగు, విద్యుత్ వంటి సమస్యల పరిష్కారానికి ముందడుగు వేశారు. ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్న ఎమ్మెల్యే నసీర్ బుధవారం వెలగపూడి సచివాలయంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను ప్రత్యేకంగా కలిశారు. నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల గురించి వినతిపత్రం అందజే శారు. స్థానిక పొత్తూరివారి తోట, మణి పురం బ్రిడ్జి వద్ద, రాజీవ్ గృహ కల్ప, శారదాకాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని వివరించారు. 40 ఏళ్ల క్రితం ఆర్‌డీఎస్ఎస్ పథకం కింద ఫేజ్-1 విద్యుత్ లైన్లు నిర్మించారని, ప్రస్తుతం ఇవన్నీ శిథిలావస్థకు చేరాయని తెలిపారు. పొత్తూరివారి తోట, మణిపురం బ్రిడ్జివద్ద, రాజీవ్ గృహకల్ప, శారదా కాలనీ ప్రాంతాల్లో ఫేజ్-3 నూతన సబ్ స్టేషన్లు నిర్మించాలని కోరారు. తద్వారా విద్యుత్ అంతరాన్నినివారించవచ్చని మంత్రి గొట్టిపాటి రవి దృష్టికి తీసుకొచ్చారు. అదే విధంగా విద్యుత్ వైర్లు కూడా శిథిలావస్థకు చేరుకున్నాయని, దీంతో తరచూ తెగిపడిపోతున్నాయని తెలిపారు. వీటిని కూడా మార్చాలని కోరారు.

ముగ్గురికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-మంగళగిరి : ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను బుధవారం టీడీపీ నాయకులు బాధితుల ఇంటికి వెళ్లి అందజేశారు. మంగళగిరి మండలం పెద్దవడ్లపూడి గ్రామంలో లామ్ ప్రసాద్‌కి రూ.1,01,208ల చెక్కును, మోర్ల విజయలక్ష్మికి రూ.46,150ల విలువైన చెక్కును, గోనుగుంట్ల శ్రీహరిరావు(లేటు) రూ.52,132ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను మొత్తం ముగ్గురికి రూ.1,99,490ల విలువైన చెక్కులను మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ చేతుల మీదుగా అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కులు రావడానికి కృషిచేసిన మంత్రి నారా లోకేష్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్ బాబు, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, చింతల ఏడుకొండలు, జాలాది సందీప్, కోట అరుణ్ దత్ తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నిర్మూలనపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-దుగ్గిరాల: కుష్టు రోగగ్రస్తులకు అల్సర్‌డ్రెస్సింగ్, అంగవైకల్యం తీవ్రరూపం దాల్చకుండా తగు చర్యలు తీసుకోవాలని నేషనల్ మెడికల్ అడ్వైజర్ జర్మనీ లెప్రర్స్ రిలీఫ్ అసోసియేషన్ డాక్టర్ ఆసిన్ తెలిపారు. మండల పరిధిలోని మోరంపూడి గ్రేటనాల్టీస్ నందు బుధవారం నూతనంగా జర్మన్ లెప్రసీ రిలీఫ్ అసోసియేషన్ సహకారంతో కుష్టు వ్యాధి నిర్మూలన పై అవగాహన సదస్సు నిర్వహించారు. అదేవిధంగా ఆసుపత్రిలో ఇన్‌పేషెంట్, ఔట్ పేషెంట్ సేవలను ప్రారంభించారు. తొలుత వచ్చిన అతిథులకు పుష్పగుచ్చాలను అందించి స్వాగతం పలికారు. ముఖ్యంగా జిల్లాలో ఉన్న మున్నంగి, కొల్లిపర, నూతక్కి పెదవడ్లపూడి, తెనాలి, దుగ్గిరాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణ కార్యక్రమం పై స్క్రీన్ పై అవగాహన జరిపారు. అనంతరం వచ్చిన అతిథులకు శాలువాలతో సన్మానించి, అనంతరం బ్రోచర్‌ను ఆవిష్కరించారు. మెమొంటోలను అందజేశారు. తెనాలికి చెందిన జైన్ సంఘం సభ్యులు 50 మంది రోగులకు దుప్ప ట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేటనాల్టీస్ డైరెక్టర్ వంగర హేమచంద్, చైర్మన్ జీఎస్ రామోహన్‌రావు, నేషనల్ మెడికల్ అడ్వైజర్ జర్మనీ లెప్పర్స్ రిలీఫ్ అసోసియేషన్ డాక్టర్ అసిస్, పెన్నా రీజనల్ రీసెర్చ్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీలేఖ, జిల్లా లెప్రసీ ఆఫీసర్ శ్రీనివాసులు, వైద్యులు సి.ఇందిర, సిహెచ్ శివకుమార్, జి.రవి, గ్రేటనాల్టీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అంబటి మురళీకృష్ణపై కఠిన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పెదకాకాని : అమరావతి కోసం పొన్నూరు నియోజకవర్గంలో 72వేల ఎకరాల పంట పొలాలను ముంచే శారని, కొండవీటి వాగు వరదలు మళ్ళించి పొన్నూరులో రైతుల పంట పొలాలు ముంచి తీవ్ర నష్టం చేకూర్చారని వైసీపీ నాయకులు అంబటి మురళీకృష్ణ చేసిన నిరాధారమైన అసత్య ఆరోపణలు వల్ల మా ప్రాంత రైతుల ప్రతిష్టకు మచ్చ తెచ్చే విధంగా ఉన్నవి. ఇలాంటి ఆరోపణలు చేసిన అంబటి మురళీకృష్ణపై కఠిన చర్యలు తీసుకోవాలని పెదకాకాని మండల రైతులు, టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో పెదకాకాని పోలీస్ స్టేషనలో ఫిర్యాదు చేయడం జరిగింది.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: విద్యుత్ లైన్లు నిర్వహణ కారణంగా గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మారుతినగర్, భాగ్య నగర్, తుఫాన్ నగర్, నాయీ బ్రాహ్మణ కాలనీ, తురక పాలెం రోడ్డు వద్ద విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని టౌన్-2 డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గురవయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు

ఆర్.ఓ.సి.నెం.2305/2025/ఇ1 తేది: 20-08-2025

నిట్ నెం.30/జె.టి.ఓ/2025-26

మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ - సాధారణ నిధులు మరియు 15వ ఆర్థిక సంఘ నిధుల క్రింద ఈ దిగువ ఉదహరించిన పనులకుగాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండరు పిలువబడినది.

మొత్తము పనులు - 32	అంచనా వ్యయము రూ.170.01 లక్షలు
పని నెం. 01 నుండి 32 వరకు	
1. టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన ప్రారంభ తేదీ	: ది.22-08-2025 ఉదయము గం.11.00ని.ల నుండి
పని నెం. 10 నుండి 32 లకు	
2. టెండర్లు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన చివరి తేదీ	: ది.29-08-2025 ఉదయము గం.11.00ని.ల వరకు
3. ప్రైస్ బిడ్ తెరుచు తేదీ	: ది.29-08-2025 మధ్యాహ్నము గం.02.00ని.లకు
పని నెం. 01 నుండి 09 లకు	
4. టెండర్లు షెడ్యూల్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన చివరి తేదీ	: ది.05-09-2025 ఉదయము గం.11.00ని.ల వరకు
5. ప్రైస్ బిడ్ తెరుచు తేదీ	: ది.05-09-2025 మధ్యాహ్నము గం.02.00ని.లకు

మిగతా వివరములకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ http://www.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.

సం/- కమిషనరు, మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

IN THE COURT OF THE II ADDL. CIVIL JUDGE(JUNIOR DIVISION)::TENALI
O.S. No. 664 / 2024

Between:
Bommu Venugopala Reddy ...Plaintiff
And
Vadinala Prasad ...Defendant

To,
Vadinala Prasad, S/o.Lakshmaiah, Attender in Tenali Municipality,Town Planning Section, Tenali, Guntur District.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై శ్రీ కోర్టువారి ద్వారానూ మరియు రిజిష్టరు పోస్టు ద్వారానూ ఎన్ని పర్యాయములు దావా సమన్లను పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారు సబ్‌స్టిట్యూట్ ఉత్తర్వుల ప్రకారము **ది.18-09-2025**వ తేదీ **ఉ॥ గం.10-30ని॥**లకు శ్రీ కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా వున్నచో తెలుప గలరు. లేనియెడల శ్రీ కోర్టువారు మీ పరోక్షమందు తీర్మానం చేయబడును.

దిండు శ్రీనివాస్, వాది తరపు న్యాయవాది.
తెనాలి. సెల్: 9849229704

దస్తావేజు పోయినది

గుంటూరు సిటీ, మంగళదాస్ నగర్, మునిసిపల్ స్కూలు దగ్గర, 2వ లైను, డోరు నెం.8-17-7రు కాపురస్తులు కర్రి రజిని కాంతారావు గారి కుమారుడు కర్రి సాయి బాబు(సెల్: 9492623594) అను నేను ది.01-03-2025న శ్రీ పెదకాకాని సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయంలో రిజిష్టరు కాబడిన విక్రయ **దస్తావేజు నెం.1133/2025**రు ఒరిజినల్‌ను ఒక కవరులో పెట్టుకుని ది.10-08-2025న నా ఇంటి వద్ద నుండి ఆర్.టి.సి బస్టాండ్ సెంటర్‌కు జిరాక్సు నిమిత్తం వెళ్లుచుండగా మార్గమధ్యలో ఎక్కడో పడిపోయినది. సదరు దస్తావేజు కోసం ఎంత వెతికిననూ ప్రయోజనంలేదు. పై నెంబరుగల దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

రాహుల్ గాంధీ ప్రశ్నలకు మోదీ సమాధానం చెప్పాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన త్యాగమూర్తి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని ఏపీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే షేక్ మస్తాన్ వలి అన్నారు. దేశానికి సాంకేతిక విప్లవాన్ని తీసుకువచ్చిన నాయకుడు, 18 సంవత్సరాల యువతకు ఓటు హక్కు కల్పించి పాలనా వ్యవహారాల్లో వారిని భాగ స్వాములు చేసిన నాయకుడు రాజీవ్ గాంధీ అని కొని యాడారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా గుం టూరు తూర్పు నియోజకవర్గంలోని మస్తాన్‌వలి కార్యాల యంలో బుధవారం రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మస్తాన్ వలి మాట్లాడుతూ స్వతంత్రంగా వ్యవహరించాల్సిన ఎన్ని కల కమిషన్ మోదీ కమీషన్‌గా మారిపోయింద న్నారు. ఓట్ చోరీపై రాహుల్ గాంధీ లేవనెత్తిన ప్రశ్నలకు మోదీ, ఎన్నికల కమీషన్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమా ండ్ చేశారు. కార్యక్రమంలో షేక్ ఖాసీం షరీఫ్, ఖలీల్, అంబటి రత్తయ్య, మైలా కిరణ్, కరీం, జానీ, సాంబశివ రావు, రెహమాన్, సయ్యద్ జానీ, హుద్దు, తిరుమలరావు, మేఘనాద్, రసూల్, అబ్బు పాల్గొన్నారు.

అమరావతిపై వైసీపీ నాయకుల విష ప్రచారం దుర్మార్గం : యాగంటి

విశాలాంధ్ర-మాచర్ల: ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతి ఇటీవల వర్షాలకు నీటమునిగిందని వైసీపీ నాయకులతో ప్రతిపక్ష నేత వైయస్ జగన్ తప్పుడు ప్రచారం చేపించటం దుర్మార్గమని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగ ంటి మల్లికార్జునరావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాల యంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశాన్ని నిర్వ హించారు. యాగంటి మాట్లాడుతూ అమరావతి ప్రాంత మంతా నీటమునిగిందంటూ చేస్తున్న వైసీపీ నాయకుల ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. నాడు జగన్ అసెంబ్లీ సాక్షిగా రాజధానిగా అమరావతికి కట్టుబడి ఉన్నానంటూ, నివాసముండేందుకు ఇల్లు కూడా కట్టుకు న్నానని మాట్లాడిన మాటలను గుర్తు చేశారు. మాయ మాటలతో నాడు అధికారాన్ని చేపట్టిన జగన్ రాష్ట్రాన్ని అంధకారంగా మార్చాడన్నారు. సీఎం చంద్రబాబు నేతృ త్వంలో రూ.50వేల కోట్లతో రాజధాని అమరావతి నిర్మాణపనులు ప్రారంభించారని, పనులు ప్రారంభంలోనే ఎలా, ఎట్లా అవినీతి జరిగిందో వైసీపీ నాయకులు సమా ధానం చెప్పాలన్నారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం సస్యశ్యామలంగా, అభివృద్ధి బాటలో పరుగులు పెడుతు ందని అది చూసి ఓర్వలేకనే వైసీపీ నాయకులు కుట్ర పూరిత రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. ప్రజా దరణ పొందుతున్న కూటమి ప్రభుత్వంపై వైసిపి నాయ కుల విష ప్రచారంలో అర్థం లేదన్నారు. ప్రసాద్, తిక్కా కొండలు, బ్రహ్మం, ఆంజనేయులు పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-రాజుపాలెం : రాజుపాలెం మండలం పెద నెమలిపూరి గ్రామంలో టీడీపీ నాయకులు కీర్తిశేషులు గుత్తా వాసు నూతన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి మోక్షమెప్పుడు

- గుంటూరు జిల్లా ఐక్యవేదిక చైర్మన్ చాంద్‌బాషా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వ ఉద్యోగుల, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యల పరిష్కారా నికి మోక్షమెప్పుడని గుంటూరు జిల్లా ఐక్యవేదిక చైర్మన్ సయ్యద్ చాంద్‌బాష ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ మేరకు బుధవారం గుంటూరు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి 14 నెలలు గడుస్తున్నా..నేటికీ ఏ ఒక్క సమస్య కూడా పరిష్కరించలేదన్నారు. గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న వేల కోట్ల రూపాయల బకాయిలు ఈరోజు వరకు చెల్లించలేదని, 2023, జులై 1వ తేదీ నుంచి అందాల్సిన 12వ వేతన సవరణ సంఘం ఈరోజు వరకు ఎటువంటి కమిటీని కూడా ఏర్పాటు చేయలేదని అన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఒక్క డీఏ కూడా చెల్లించలేదని, చివరికి మేము చెల్లిస్తున్న ఈహెచ్ఎస్ కింద నెలకు రూ.225 నుంచి, రూ.300 చెల్లిస్తున్నామని, అయిన మాకు ఎటువంటి నగదు రహిత చికిత్స అందడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్ర ప్రభు త్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం లేదని, గత ప్రభుత్వం లాగానే ఈ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తున్నారని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సీపీఎస్‌పై ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరారు. గుంటూరు జిల్లా ఐక్యవేదిక జిల్లా సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కరిముల్లా షౌఖాద్రి, నగరశాఖ అధ్యక్షులు వై.నాగేశ్వర రావు, నగర శాఖ కార్యనిర్వహక కార్యదర్శి వి.పెదరత్తయ్య, తాడికొండ తాలూకా యూనిట్ అధ్యక్షులు సుబ్బారావు పాల్గొన్నారు.

వరినాటు వేసిన కలెక్టర్ అరుణ్‌బాబు

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: పంట నష్టపరిహా రానికి క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్తున్న జిల్లా కలెక్టర్ అరుణ్ బాబుకు వరి నాటు వేస్తున్న రైతు కూలీలు కనిపించారు. వారితో మాటా డుతూ తాను సైతం పొలంలోకి దిగి వరి నాటు వేసేందుకు సిద్ధమైన సంఘటన మండలంలోని వీరాపురం గ్రామంలో చోటుచేసుకుంది. బుధ వారం జరిగిన ఈ ఆసక్తికర సంఘటన రైతు కూలీలతో పాటు వెంట వచ్చిన అధికారులను ఆశ్చర్యానికి గురిచేసింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పల్నాడు జిల్లాలో పంట నష్టం వాటిల్లింది. పరి శీలనకు వెళ్తూ ప్రధాన రహదారి వెంటవరి నాటు వేస్తున్న రైతులతో మాట్లాడేందుకు కలెక్టర్ అరుణ్ బాబు ఆగి ముచ్చటి చారు. దీనిలో భాగంగా ఆయన ఉత్సాహంగా పాగాని పొలంలోకి దిగి వరి నాటు వేస్తూ రైతు కూలీలతో వారి రోజువారి దినచర్యపై ముచ్చటించారు. దీంతో వెంట వచ్చిన గురజాల ఆర్డీవో మురళి కృష్ణ, పిడుగు రాళ్ల తహసీల్దార్ మధుబాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ తురక వీరాస్వామి, సొసైటీ అధ్యక్షులు వడ్డవల్లి సర్వేశ్వరరావుతో పాటు పలువురు నాయకులు పొలంలో దిగి వరి నారు వేసి తాము సైతం అని చాటుకున్నారు.

అభివృద్ధి లేని రాష్ట్రంలో జిల్లాల విభజన ఎవరి కోసం..ఎందుకోసం?

- రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నేటి పాలకులతో ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని సాధ్యమేనా ? అని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీని వాస్ బుధవారం ఒక ప్రకటనలో ప్రశ్నించారు. జిల్లాల పేరు మార్పుల్లో ఎన్టీఆర్‌కు అన్యాయం జరిగిందని, వైఎ స్సార్‌కు న్యాయం చేయటం వెనుక ఉన్న ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. అసలు ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం మన పాల కులు సాధించింది ఏమైనా ఉందా? అని, అభివృద్ధి లేని రాష్ట్రంలో జిల్లాల విభ జన ఎవరి కోసం..ఎందుకోసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అడ్డగోలుగా ఢిల్లీ రాజకీయాల అవసరార్థం ఆంధ్రప్రదేశ్‌ను అశాస్త్రీయంగా విభజించి రాష్ట్రానికి పెద్ద గాయం చేశారని ధ్వజమెత్తారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌కు విభ జన చట్ట ప్రకారం అప్పగించాల్సిన ఏ ఒక్కటీ ఇవ్వకపోగా చట్టపరమైన హక్కు లను నేటికీ మోదీ సర్కార్ అమలు చేయకుండా ఆంధ్ర రాష్ట్రాన్ని అడుగడుగున వంచిస్తున్నారని విమర్శించారు. నేటి ప్రధాన వ్యాపార రాజకీయ పార్టీలను బొందపెట్టి కొత్తతరం నేతలు చట్టసభల్లోకి అడుగు పెట్టాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఆంధ్ర ప్రదేశ్‌కు కేంద్రం నుంచి రావాల్సిన చట్ట బద్ధమైన హామీలను గల్లా పట్టుకుని సాధించుకురావ టానికి ఆంధ్రప్రదేశ్ నుంచి దమ్మున్న నేతలను ఎన్నుకుందామని, మన భవిష్యత్‌కు మనమే పునాదులుగా నిలుద్దాం అంటూ ఆయన నేటి యువతరా నికి పిలుపునిచ్చారు.

పేద విద్యార్థికి 'స్ఫూర్తి ఫౌండేషన్' చేయూత

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : అందరూ బాగుండాలి- అందులో మనముండాలి..అప్పుడే అసలైన అభివృద్ధి సాధించి నట్లని స్ఫూర్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి అన్నారు. మనతో పాటు మన చుట్టూ ఉన్న సమాజం కూడా అభివృద్ధి చెందాలన్న ఆకాంక్ష ప్రతి ఒక్కరిలో పెంపొం దాలని ఆయన అన్నారు. బ్రాడీపేటలకు చెందిన జీవిఎల్ జోశ్రిత అనే 8వ తరగతి విద్యార్థినికి చేయూత అందించాలని స్ఫూర్తి ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్ సంకల్పించారు. అందుకు గానూ బ్రాడీపేటలోని కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అప్పిరెడ్డి జోశ్రిత అనే విద్యార్థినికి రూ.20వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా అప్పిరెడ్డి మాట్లాడుతూ మన సాటి వారు కూడా ఎదిగినపుడే మనం నిజమైన అభివృద్ధి సాధించినట్లని పేర్కొన్నారు. వైఎస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి చైతన్య, నగర అధ్యక్షులు రవీంద్ర, కార్పొరేటర్లు బూసి రాజలత, షేక్.రోషన్, పడాల సుబ్బారెడ్డి, అంబేడ్కర్, దూపాటి వంశీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-ప్రత్తిపాడు:స్థానిక యనమదలలో గలకిట్స్ అక్షర్ కళాశాలలో బిటెక్ మొదటి సంవత్సరం విద్యార్థు లకు ఇండక్షన్ ప్రోగ్రాంతో తరగ తులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు, సెక్రటరీ కోయి శేఖర్ విచ్చేసి జ్యోతి ప్రజ్వల నతో కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. కోయి సుబ్బారావు మాట్లాడుతూ కిట్స్ యాజమా న్యంపై ఉన్న నమ్మకంతో ఈ కళాశాలను ఎంచుకున్న తల్లిదండ్రులకు విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ప్రస్తుత పరిస్థితులకు అను గుణంగా ఇంజనీరింగ్ సిల బస్‌తో పాటు ఇన్నోవేషన్, కమ్యూనికేషన్ స్కిల్స్, రీస నింగ్, అర్థమాటిక్, కోడి ంగ్, సాఫ్ట్‌స్కిల్స్ నేర్చుకోవాలని గత సంవత్సరం ప్రముఖ ఎం ఎన్‌సీ కంపెనీలలో 120 మంది విద్యార్థులు ఉద్యోగాలు పొందారు. కోయి శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, ఆరోగ్యం, క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇస్తూ బాగా చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు అందుకోవాలని సూచించారు. రెండవ సంవత్సర విద్యార్థులు దాన్సులతో నూతన విద్యార్థు లకు స్వాగతం పలి కారు. కార్యక్రమానికి వివిధ విభాగా ధిపతులు డాక్టర్ జి.గురో శశవ దాసు, డాక్టర్ ఎస్‌కే ఖమ్రుద్దీన్, డాక్టర్ ఆర్.బుల్లి బాబు, డాక్టర్ కె.ఆంజనే యులు పాల్గొన్నారు.

కాపు జన హితైషుడు దాసరి రాము

- కుమార్తె సంతాప సభకు పెద్ద ఎత్తున తరలివచ్చిన అన్ని రాజకీయ పార్టీల నాయకులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దశాబ్దాలుగా కాపు, ఒంటరి, బలిజ, నాయుడు కులాల మధ్య ఐక్యతకు రెండు తెలుగు రాష్ట్రా లతో పాటు తమిళనాడు, ఒరిస్సా, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, దుబాయ్, సింగపూర్, మలే షియా, యూరప్ దేశాలలో కూడా పర్యటించి విశేషంగా కృషి చేస్తున్న దాసరి రాము కుటుంబంలో ఏకైక కుమార్తె శేష సాయి ప్రియాంక అకాల మరణం తీవ్ర విషా దాన్ని పంచిందని, చదువుకుంటూ తండ్రితో పాటు తనుగా రాజ కీయ, సేవా కార్యక్రమాలలో పాలుపంచుకున్న హారికకు సద్గతులు ప్రాప్తించా లని టీడీపీ, వైసీపీ, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు దాసరి రాము గీత దంపతులకు, కుమారుడు పవన్‌కు తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక రింగ్ రోడ్డు సిద్ధార్థ కన్వెన్షన్ సమావేశ మందిరంలో సంస్మరణ సభ నిర్వహించారు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, మాజీ పార్లమెంట్ సభ్యులు మోదుగుల వేణుగోపాల రెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు, మాజీ శాసనసభ్యులు లింగం శెట్టి ఈశ్వరరావు, షేక్ మస్తాన్ వలి, కిలారి రోశయ్య, దేగల ప్రభాకర రావు, తులసి ధర్మచరణ్, యోగేష్, రిటైర్డ్ ఎస్పి సిహెచ్ చక్రపాణి, హారిక స్నేహితులు వందలాదిమంది కాపు నాయకులు, దాసరి రాము దంపతులను పరామర్శించారు.

సబ్ జైలును తనిఖీ చేసిన ఎస్డీపీవో

విశాలాంధ్ర-గురజాల: రెవెన్యూ డివి జన్ కేంద్రం గురజాలలోని సబ్ జైలును బుధవారం ఎస్డీపిఓ జగదీష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైల్ లోని ఖైదీలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకు న్నారు. తనిఖీ అనంతరం ఎస్డీపిఓ జగదీష్ జైల్ సూపరింటెండెంట్‌కు పలు సూచనలు చేశారు.

సీపీఐ రాష్ట్ర 28వ మహాసభలను జయప్రదం చేయండి

– సీపీఐ నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్

విశాలాంధ్ర–గుంటూరు కలెక్టరేట్ : రాష్ట్ర సమగ్రాభివృద్ధి లక్ష్యంగా, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సీపీఐ రాష్ట్ర 28వ మహాసభలు ఒంగోలు నగరంలో పెద్దఎత్తున జరుగుతున్నాయని, దీనిలో భాగంగా 23వ తేదీన జరిగే ప్రజా ప్రదర్శన, బహిరంగ సభకు గుంటూరు నగరంలోని సీపీఐ శ్రేణులు తరలి వెళ్ళి జయప్రదంలో భాగస్వామ్యం కావాలని సీపీఐ నగర కార్యదర్శి ఆకిటి అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ గుంటూరు నగరంలోని శంకర్ విలాస్ బ్రిడ్జి పునర్నిర్మాణ పనులు జరుగుతున్న సందర్భంలో ప్రధానంగా వాడుకలో ఉన్న పట్టాభిపురం ఫ్లైఓవర్ గుంతలమయం అవడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే పట్టాభిపురం ఫ్లైఓవర్‌కు మరమ్మత్తులు పూర్తిచేసి వాహనదారుల ఇక్కట్లను తీర్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి రావుల అంజిబాబు, కార్యవర్గ సభ్యులు మంగా శ్రీనివాసు, జంగాల చైతన్య, గుండెబోయిన లక్ష్మి, విరిగినేని వెంకటేశ్వర్లు, బి.వెంకటే శ్వరరెడ్డి, చినపోతుల విజయకుమార్, సీనియర్ నాయకులు నూతలపాటి చిన్న తదితరులు పాల్గొన్నారు.

చవితి మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

విశాలాంధ్ర–గురజాల: వినాయక చవితి మండపాల ఏర్పాటుకు అనుమతి తప్పని సరిగా తీసుకోవాలి అని సిఐ భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా మండపాల ఏర్పాటు సమయంలో పాటించవలసిన సూచనలకు సంభందించి బుధవారం సిఐ ప్రకటన విడుదల చేశారు. గ్రామాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసేవారు గ్రామస్థులకు ఇబ్బంది కలగకుండా చూడాలని, విగ్రహం ఎత్తు 12అడుగులు మించరాదు అని, మండపానికి విద్యుత్ ఏర్పాటుకు విద్యుత్ శాఖ అనుమతులు తప్పనిసరి అని తెలిపారు. రాత్రి సమయంలో మండపం వద్ద నిర్వాహకులు బస చేయాలని, ఉదయం 9గంటల నుండి రాత్రి 10గంటల వరకు మాత్రమే పూజలు నిర్వహించి మైకులు వినియోగించాలి అని, ఎటువంటి రాజకీయ నాయకుల ఫోటోలు, పార్టీల జెండాలు, హీరోల ఫోటోలు ఉంచరాదు అని సిఐ తెలిపారు. నిమజ్జనం సమయంలో అనుమతి ఉన్న దారిలోనే నిమజ్జన యాత్ర నిర్వహించి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలి అని సిఐ భాస్కర్ తెలిపారు.

వయోవృద్ధుల సమస్యల పరిష్కరిస్తాం

విశాలాంధ్ర–గుంటూరు సిటీ: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల సమస్యలపై దృష్టి పెట్టి తక్షణ పరిష్కారం అందిస్తామని రాష్ట్ర విభిన్న ప్రతిభా వంతులు వయోవృద్ధుల కార్పొరేషన్ చైర్మన్ గడు పూటి నారాయణ స్వామి అన్నారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. నారాయణ స్వామి మాట్లాడుతూ వికలాంగులు, వయోవృద్ధుల ఫించన్లు తొలగించి వారి కడుపుకొట్టిన ఘనత వైసీపీ నేత జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారందరికీ తగిన న్యాయం చేసిందని గుర్తు చేశారు. వైసీపీ నేతలు అధికారంలో ఉన్నప్పుడు అనర్హులకు ఫించన్లు ఇచ్చి కోట్లాది రూపాయల నిధులు దుర్వినియోగం చేసిన సం గతి మరచిపోయారా అని ప్రశ్నించారు. దివ్యంగులకు త్రిచక్ర వాహనాలు ఇవ్వ నున్నట్లు కూడా కూటమి ప్రభు త్వం నిర్ణయం తీసుకు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కసుకుర్తి హనుమంత రావు, మర్రిపాటి శ్రీనివాస్, సాయి, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర మహాసభల్లో గేయాలతో జోష్

విప్లవ గీతాలతో చైతన్యం నింపుతున్న కంచర్ల కాశయ్య గీతాలు

విశాలాంధ్ర–మంగళగిరి : ఒంగోలులో ఈ నెల 20వ తేదీ నుంచి 25వ తేదీ వరకు జరుగుతున్న సీపీఐ రాష్ట్ర 28వ మహాసభల వేడుకల్లో విప్లవ గీతాలతో చైతన్యం నింపుతున్న ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు కంచర్ల కాశయ్య ఆకట్టుకున్నారు. మహాసభలకు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ప్రతినిధులు, కార్యకర్తలు పెద్దఎత్తున హాజరవుతుండగా, సభా ప్రాంగణం ఎర్ర జెండాలతో ఉత్సాహభరిత వాతావరణాన్ని సంతరించు కుంది. కార్మిక–రైతు–విద్యార్థి–మహిళా ఉద్యమాల స్ఫూర్తిని ప్రతిబింబించే విప్లవ గేయాలను కాశయ్య ఆలపించగా, హాజరైన జనసందోహం నినాదాలతో ఊగి పోయింది. ప్రజా పోరాటాలకు పాటే శక్తి, గీతమే గర్జన అంటూ ఆయన పిలుపునిచ్చారు. సమాజంలో జరుగు తున్న అన్యాయాలపై పోరాడేందుకు సీపీఐ శ్రేణులు మరింత బలంగా ముందుకు సాగాలన్న పిలుపుతో మహాసభలు చైతన్య వేదికగా నిలుస్తున్నాయని నాయ కులు పేర్కొన్నారు. ప్రజానాట్యమండలి గేయాలకు ప్రసిద్ధుడైన కాశయ్య ఇప్పటికే అనేక ఉద్యమాల్లో తన గళంతో ప్రజలను ఉద్దీపన చేసిన విషయం తెలిసిందే. ఈసారి మహాసభల్లోనూ ఆయన గళం విప్లవ జ్వాలలను రగిలించాలి.

సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

విశాలాంధ్ర–అమరావతి: బ్రిటీష్ సామ్రాజ్యవాదులను గడగడలాడిస్తూ దేశ స్వాతంత్రం కోసం నిరంతరం పోరాడుతూ ప్రజల పక్షాన నిలబడిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని పెదకూరపాడు నియోజకవర్గ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరాపట్నం రామకృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన అమరావతిలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సీపీఐ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. సభకు గ్రామ శాఖ కార్యదర్శి శీలం ముని అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ సీపీఐ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని శత వసంతాల ఉత్సవాలు నిర్వహిస్తున్న తరుణంలో సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈ నెల 23 నుంచి 25వ తేదీ వరకు ఒంగోలు నగరంలో సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయన్నారు. పేదల పక్షాన పోరాడే కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేసేందుకు ఈ ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మునగోటి శ్రీనివాసరావు మాట్లాడుతూ 28వ రాష్ట్ర మహాసభ సందర్భంగా 23వ తేదీ ఒంగోలు నగరంలో జరిగే బహిరంగ సభలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, కార్యదర్శి కె.నారాయణ, తెలంగాణ సీపీఐ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, రావుల వెంకయ్య, అక్కినేని వనజ, ముప్పాళ్ళ నాగేశ్వర రావు, జేవీ సత్యనారాయణమూర్తి, ఈశ్వరయ్య, నల్లూరి వెంకటేశ్వర్లు, ఎంఎల్ నారా యణ, ఆరు వెంకట్రావు తోపాటు సభకు అధ్యక్షత వహిస్తున్న సీపీఐ కార్యదర్శి కె.రామకృష్ణ పాల్గొని ప్రసంగించే బహి రంగ సభ, ప్రదర్శనను జయప్రదం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. సమావేశంలో అమరావతి మండల సీపీఐ కార్యదర్శి కారంపూడి చెన్నకేశవ, నాయకులు వేదాంతం, కె.మంత్రాలు, వై.సతీష్, మేడా శంకర్, ఎస్కే కర్రిముల్లా, పానయ్య పాల్గొన్నారు.

మణిపాల్ హాస్పిటల్‌లో ఐదు నెలల శిశువుకు లివర్ మార్పిడి

విశాలాంధ్ర–తాడేపల్లి : మణిపాల్ హాస్పిటల్‌లో కేవలం ఐదు నెలల పసికందుకు విజయవంతంగా లివర్ మార్పిడి(లివర్ ట్రాన్స్‌ప్లాంట్) చికిత్స మణిపాల్ డాక్టర్లు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా స్థానిక మణిపాల్ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లివర్ ట్రాన్స్‌ప్లాంట్ ప్రోగ్రాం హెడ్ ప్రొఫెసర్ డాక్టర్ టామ్ చెరియన్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యంత చిన్నవయస్సులైన బిడ్డలకు చేసిన ఆపరేషన్లు 90 శాతం సక్సెస్ రేట్ సాధించినట్లు తెలిపారు. పిల్లల లివర్ మార్పిడి శస్త్ర చికిత్స డాక్టర్ల బృందం అత్యంత నైపుణ్యంతో చేయాల్సి ఉంటుందని వెల్లడించారు. దేశ వ్యాప్తంగా ఇలాంటి సెంటర్లు ఐదు నుంచి ఏడు మాత్రమే ఉన్నాయని, మణిపాల్ ఒకటని పేర్కొన్నారు. తల్లి నుంచి లివర్‌ను తీసి ప్రత్యేకంగా చిన్నదిగా మార్చి శస్త్రచికిత్స చేయటం మరువరాని ఘట్టంగా మిగిలిందని వివరించారు. మణిపాల్ హాస్పిటల్ డైరెక్టర్ రామాంజనేయరెడ్డి మాట్లాడుతూ కోస్తా తీర ప్రాంత ప్రజలకు అందుతున్న సేవలతోపాటు సౌత్ ఏషియన్ భాగస్వామ్యంతో చాలా తక్కువ కాలంలోనే లివర్ వ్యాధులకు చికిత్సలో సెంటర్ ఆఫ్ ఎక్సలెంట్‌గా నిలవడం తమకు గర్వకారణంగా ఉందని వెల్లడించారు. ఈ ఆపరేషన్ విజయ వంతంలో డాక్టర్లు రవికుమార్, ఉదయ్ బేతపూడి (పీడియాట్రీసినియన్లు) దినేష్ గోంట్ల, అరవింద్ గోగినేని (ఇంటెన్సీవిస్టులు), రాజేష్ బత్తిన, రాజేష్ చంద్ర(గ్యాస్ట్రో ఎంటరాలజీ నిపుణులు) మీరందరూ కలిసి ప్రొఫెసర్ చేరియన్ సర్జికల్ టీంతో కలిసి సమన్వ యంతో, అత్యంత నైపుణ్యం కలిగిన ట్రాన్స్‌ప్లాంట్ శస్త్ర చికిత్సను పూర్తి చేశారు.

దోమలతో బెంబేలెత్తుతున్న ప్రజలు

విశాలాంధ్ర–పెదనందిపాడు: ఇటీవల కురిసిన వర్షాలకు నందిపాడులో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక రోడ్డుపైనే మురుగునీరు నిలిచి దోమలు విపరీతంగా పెరిగాయి. దీంతో ప్రజలు దోమకాటుకు గురై ఎక్కడ జబ్బుల బారిన పడతామేమోనని ఆందోళన చెందుతున్నారు. అధికవర్షాలు కురిసినప్పుడు గ్రామంలో సంబంధిత అధికారులు పర్యటించి ఎక్కడ వర్షం నీరునిలబడిందో గుర్తించి నీటిని మురుగు కాలవల్లోకి పంపించే ఏర్పాట్లు చేయరు. వర్షాకాలం మొదలై మూడు నెలలు గడుస్తున్న ఇంతవరకు గ్రామంలో ఒక్కసారి కూడా దోమలని వారణకు ఫాగింగ్ చేయటానికి అధికారులు చర్యలు తీసుకోలేదు. ప్రభుత్వం ప్రకటించిన కార్యక్రమాలు తూతూ మంత్రంగా నిర్వహించి వారి బాధ్యత తీరిపోయినట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా దోమల నివారణకు చర్యలు తీసుకోకపోతే ప్రజలు జబ్బుల బారినపడితే దానికి సంబంధిత అధికారులే బాధ్యతవహించాల్సి ఉంటుంది.

దీనంగా మారిన ఆటో డ్రైవర్ల పరిస్థితి

విశాలాంధ్ర–పెదకూరపాడు: రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సదుపాయాన్ని ఆగస్టు 15 నుంచి కల్పించారు. ఆనాటి నుంచి ఆటోలు ఎక్కే వారు లేకపోవడంతో డ్రైవర్లు పూట గడవని స్థితిలో ఉన్నామని ఆవేదన చెందారు. ప్రభుత్వం ఆటోడ్రైవర్ల విషయంలో కూడా ఆలోచన చేసి తమ ఆటోలను నేరుగా ప్రభుత్వమే తీసుకుని నెలకు రూ.30వేలు ఇచ్చి, ఆయిల్ పోయించి ఉచిత ఆటోల సదుపాయం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయమై అన్ని యూనియన్లు ఏకమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. షేక్ బాజీ, సత్యం, రఫీ పాల్గొన్నారు.

ఉత్తమ స్టాఫ్ నర్స్‌గా రాజారత్నం

విశాలాంధ్ర–దుర్గి : ఉద్యోగ విధుల్లో అత్యుత్తమ పనితీరు, అంకితభావం కనబర్చిన స్టాఫ్ నర్స్ బి.రాజారత్నంకి గుర్తింపు దక్కింది. నర్సరావుపేటలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ఆధ్వర్యంలో రాష్ట్ర పౌరసంఘరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చేతుల మీదుగా ఉత్తమ స్టాఫ్‌నర్స్‌గా రాజారత్నం ప్రశంసాపత్రం అవార్డు అందుకున్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సంద ర్భంగా దుర్గి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్టాఫ్ నర్స్ రాజారత్నం ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. ఉత్తమ స్టాఫ్ నర్స్‌గా గుర్తించినందుకు వైద్య ఆరోగ్య శాఖ పల్నాడు జిల్లా డీఎంహెచ్ఓ రవికి ఆమె ధన్యవాదాలు తెలిపారు.

విజయవాడలో తొలి యు&ఐ రిటైల్ స్టోర్‌ను ప్రారంభించిన సినీ తార నభా నటేష్

- దేశంలోని ప్రధాన నగరాల్లో బ్రాండ్ విస్తరణలో భాగంగా ప్రత్యేక స్టోర్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: భారతదేశంలోని ప్రముఖ గాడ్జెట్, యాక్సెసరీస్, ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయినటువంటి యు%ఐ మొట్టమొదటి ప్రత్యేకమైన రిటైల్ స్టోర్‌ను విజయవాడలో ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ తెలుగు నటి నభా నటేష్ ముఖ్య అతిథిగా హాజరై యు%ఐ స్టోర్ ను ప్రారంభించారు. ఇందులో సంస్థ డైరెక్టర్ పరేష్ విజ్ పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా 150కి పైగా ప్రత్యేక స్టోర్‌లతో తమ విస్తృత శ్రేణి ఉత్పత్తులను, ఆడియో పరికరాలు, బ్యాటరీ, మొబైల్ యాక్సెసరీస్, లైఫ్ స్టైల్ గాడ్జెట్‌లను అందిస్తున్న యు%ఐ ఆంధ్రప్రదేశ్‌లోని కస్టమర్‌లకు కూడా ఈ సేవలు అందిస్తూ తన ప్రశస్తిని మరింత బలోపేతం చేస్తోందన్నారు. విజయవాడలోని ఔట్‌లెట్.. బ్రాండ్ యొక్క నూతన ఆవిష్కరణలను, బ్రాండ్ బెస్ట్ సెల్లింగ్ ఉత్పత్తులను ఒకే వేదికలోకి తీసుకువస్తుందన్నారు. ఈ సందర్భంగా యు%ఐ డైరెక్టర్ పరేష్ విజ్ మాట్లాడుతూ..., "మా మొట్టమొదటి ప్రత్యేక స్టోర్‌ను విజయవాడకు తీసుకురావడం మాకు చాలా సంతోషంగా ఉందన్నారు. యు%ఐ రిటైల్ భాగస్వామి జశ్వంత్, ప్రకాష్ మాలి యాజమాన్యంలోని విజయవాడ స్టోర్.., బ్రాండ్ యొక్క రిటైల్ విస్తరణలో ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుందన్నారు.

నిరంతర శ్రమే వ్యాపార సూత్రం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): నిరంతర శ్రమ, సమయపాలన, నిబద్ధత, అంకితభావం వ్యాపారంలో విజయానికి కీలకసూత్రాలని ప్రముఖ వ్యాపారవేత్త టి. హేమవతి రాజ్యలక్ష్మి అన్నారు. కేబీఎన్ కళాశాల పిజి డిపార్ట్మెంట్ ఆఫ్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో ఎం.బి.ఎ విద్యార్థులకు బుధవారం 'మీట్ ద సీఈఓ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టి. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ యుక్తితో కూడిన పని లక్షణాలను అలవాటు చేసుకోవాలని సూచించారు. వినియోగదారుల శ్రేయస్సు వ్యాపార విస్తరణ, అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. సమాజ అవసరాలను గుర్తించటం, వినియోగదారుల సంతృప్తి, వ్యవస్థలను సులభతరం చేయటం ద్వారా వినియోగదారులకు అనేక సేవల్ని అందుబాటులోకి తీసుకురావటం, సాంకేతిక నైపుణ్యాల వినియోగం వంటి అంశాలను వ్యాపారస్తులు ప్రతి క్షణం గుర్తుపెట్టుకోవాలన్నారు. కష్టాలు, నష్టాలు లేని వ్యాపారం ఉండదని, కష్టాల్ని ఎదుర్కొనే ధైర్యం లేక చాలామంది యువత ప్రారంభించిన వ్యాపారాన్ని కొద్ది కాలానికే ఆపివేయటం, తీవ్రమైన నష్టాల పాలు కావటం జరుగుతోందన్నారు. అనంతరం విద్యార్థులతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు రాజ్యలక్ష్మి ఉదాహరణతో కూడిన వివరణాత్మక సమాధానాలు ఇచ్చారు. పిజి కోర్సెస్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.వేంకటేష్, మేనేజ్మెంట్ విభాగాధిపతి రవికిరణ్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, పి.ఎల్.రమేష్ పాల్గొన్నారు. ఎంబిఏ అధ్యాపకులు స్వప్న కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఎస్‌బీఐ లైఫ్ నుంచి స్మార్ట్ షీల్డ్ ప్లస్' పాలసీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశపు అత్యంత విశ్వసనీయమైన, దిగ్గజ ప్రైవేట్ రంగ ఇన్సూరెన్స్ సంస్థల్లో ఒకటైన ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ కొత్తగా ఎస్‌బీఐ లైఫ్ స్మార్ట్ షీల్డ్ ప్లస్ పథకాన్ని ఆవిష్కరించింది. ఇది ఇండివిడ్యువల్, నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్, సిసలైన రిస్క్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకం. నేటి వినియోగదారుల మారుతున్న అవసరాలను తీర్చే విధంగా ఇది రూపొందించబడింది. భవిష్యత్ అవసరాలకు కూడా అనువుగా ఉండే విధంగా ఎస్‌బీఐ లైఫ్ - స్మార్ట్ షీల్డ్ ప్లస్ అనేది జీవితంలోని వివిధ దశల్లో పెరిగే బాధ్యతలకు తగ్గట్లుగా, సరళంగా, ప్రొటెక్షన్‌ను పెంచుకోగలిగే విధంగా ఈ పాలసీ ఉంటుంది.లెవెల్ కవర్, ఇన్‌క్రీజింగ్ కవర్, లెవెల్ కవర్ విత్ ఫ్యూచర్ ప్రూఫింగ్ బెనిఫిట్ అనే మూడు ఆప్షన్లలో ఇది లభిస్తుంది. ఇన్‌క్రీజింగ్ కవర్ బెనిఫిట్ వల్ల సమ్ అష్యూర్డ్ ఏటా 5 శాతం సింపుల్ రేటు చొప్పున పెరుగుతుంది. ఇలా సమ్ అష్యూర్డ్‌లో గరిష్టంగా 200 శాతం వరకు పెరుగుతుంది.

షియోమీ ఇండియా నుంచి రెడ్‌మీ 15 5జీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): గ్లోబల్‌గా 15 సంవత్సరాల ఆవిష్కరణలను, భారతదేశంలో 11 సంవత్సరాలను పూర్తి చేసుకున్న సందర్భంగా షియోమీ ఇండియా, రెడ్‌మీ 15 5జీని ప్రారంభించింది. ఈ కొత్త పరికరం శక్తి, పనితీరు, శైలిని మిళితం చేస్తుంది, ఇది నేటికనెక్టెడ్ వినియోగదారుల కోసం రూపొందించబడింది. రెడ్‌మీ 15 5జీ, సెగ్మెంట్‌లో మొదటిసారిగా 7000 ఎంఏహెచ్ ఈవీ-గ్రేడ్ సిలికాన్-కార్బన్ బ్యాటరీని పరిచయం చేస్తుంది. ఇది 33 వాట్ ఫాస్ట్ ఛార్జింగ్, 18 వాట్ రివర్స్ ఛార్జింగ్‌తో 48 గంటల వరకు పవర్‌ను అందిస్తుంది. ఆండ్రాయిడ్ 15తో కూడిన షియోమీ హైపర్ ఓఎస్2పై నడుస్తూ, ఇది అధునాతన ఇంటెలిజెన్స్, సున్నితమైన మల్టీటాస్కింగ్‌ను అందిస్తుంది. ఈ నెల 28 నుండి ఫ్రాస్టెడ్ వైట్, మిడ్‌నైట్ బ్లాక్, శాండీ పర్పుల్ రంగుల్లో లభ్యం కానున్న ఈ ఫోన్ ధరలు రూ. 14,999 నుండి ప్రారంభమవుతాయి.

ఏపీఎస్ ఆర్టీసీ జై భీమ్ అసోసియేషన్ నూతన జిల్లా కమిటీ

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ఏపీఎస్ ఆర్టీసీలో దీర్ఘకాలంగా కార్మికులు,ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం సానుకులంగా పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా సంస్థ (ఏపీఎస్ఆర్టీసీ)జై భీమ్ అసోసియేషన్ అధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు ప్రత్తిపాటి కిరణ్ బుజ్జి,బి.వి.ఎస్.ఎస్ నారాయణ విజ్ఞప్తి చేశారు. బుధవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఎన్టీఆర్ జిల్లా సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిధులుగా విచ్చేసిన వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్త్రీశక్తి మహిళా ఉచిత బస్సు ప్రయాణం పథకంతో ఎంతో అభినందనీయమన్నారు. సమస్యలు పరిష్కరించడానికి అసోసియేషన్ చేస్తున్న కృషిని, సాధించిన విజయాలను కార్మికులకు వివరించారు.అనంతరం అలాగే ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులుగా టీ.వి.జీ రెడ్డి, జిల్లా కార్యదర్శిగా వి.కె మూర్తి, కోశాధికారిగా నక్క కాంతారావు ఉన్నారు.

టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వండి

విశాలాంధ్ర, ఉయ్యూరు : గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన టిట్కో ఇళ్ల నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని మాజీ శాసన మండల సభ్యులు వైవిబి రాజేంద్ర ప్రసాద్ మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర సచివాలయంలో మంత్రిని కలిసిన ఆయన ఈ మేరకు పెనమలూరు శాసనసభ్యులు బోడ ప్రసాద్ తరపున కూడా విజ్ఞాపన పత్రం అందజేశారు.దీనిపై స్పందించిన మంత్రి నారాయణ తప్పకుండా మొదటి విడతలో ఉయ్యూరు నగర పంచాయతీ ఏరియాలో నిర్మించినటువంటి టిడ్కో ఇళ్ల పనులు పూర్తి చేసే విధంగా చూస్తానని హామీ ఇచ్చినట్లు రాజేంద్ర ఒ ప్రకటనలు తెలిపారు అలాగే వచ్చే జనవరి లేక ఫిబ్రవరి కల్లా 500 మరియు 12500 రూపాయలు కట్టిన లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లను పూర్తి చేసి అందిస్తామని, తరువాత 25000 వేలు కట్టిన లబ్ధిదారులకు కూడా రెండో విడతలో ఇస్తామని హామీ ఇచ్చారని అన్నారు. తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గత కొన్ని రోజుల క్రితం ఉయ్యూరు లోని 20 వార్డుల్లో పర్యటించడం జరిగిందని, దానిలో భాగంగానే టిడ్కో ఇళ్లకు డబ్బులు కట్టిన లబ్ధిదారులు అన్ని వార్డుల్లో ఈ ఇళ్ల సమస్యను మా దృష్టికి తీసుకురావడం జరిగిందని, అద్దె ఇళ్లల్లో ఉంటూ అద్దెలు కట్టలేక, టిడ్కో ఇళ్ల కోసం చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక చాలా ఇబ్బందులు పడుతున్నామని, అలాగే టిడ్కో ఇళ్ల పైన మా పేరు మీద గత వైసిపి ప్రభుత్వం బ్యాంకుల్లో తీసుకున్న అప్పులకు ఇన్స్టాల్మెంట్ కట్టమని బ్యాంకుల వాళ్లు మమ్ముల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రజలు తెలియపరిచారని రాజేంద్రప్రసాద్ మంత్రి దృష్టికి తీసుకొచ్చామన్నారు.ఉయ్యూరు నగర పంచాయతీ ఏరియాలో దాదాపుగా 3000 వేల టిడ్కో ఇల్లలు నిర్మాణం గతంలో తెలుగుదేశం పార్టీ హాయాంలో 90 శాతం జరిగిందని, తదుపరి వైసిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ ఇళ్ల నిర్మాణాన్ని ఆపేసి వాటిని పాడు పెట్టారని, మరలా కూటమి ప్రభుత్వం ఆ టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని పూర్తిచేసి అతి త్వరలోనే లబ్ధిదారులకు అందిస్తామని తెలిపారు.

25, 26 తేదీల్లో అథ్లెటిక్స్ పోటీలు : యలవర్తి

విశాలాంధ్ర - గుడివాడ : గుడివాడ నియోజకవర్గ స్థాయిలో ఈ నెల 25, 26 తేదిలలో ఎన్టీఆర్ స్టేడియంలో అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎన్టీఆర్ స్టేడియం కమిటి ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో కమిటి సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్‌తో కలసి ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావుత మాట్లాడుతూ ధ్యన్ చంద్ జయంతిని పురస్కరించుకుని క్రీడా దినోత్సవం సందర్భంగా ఈ నెల 25, 26వ తేదిలలో స్టేడియంలో అథేటిక్ పోటిలు గుడివాడ నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తునట్లు తెలిపారు. ఈ క్రీడా పోటిలలో ప్రతి క్రీడా కారులు పాల్గొని విజయవంతం చేయలన్నారు.

దోమల నివారణపై అవగాహన

విశాలాంధ్ర, ఉయ్యూరు : సిద్ధార్థ అకాడమి, విజయవాడ వారిచే నడుపబడుచున్న స్థానిక ఆడుసుమిల్లి గోపాల కృష్ణయ్య మరియు చెరకు రైతుల సిద్ధార్థ డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవం సందర్భంగా జంతు శాస్త్ర విభాగం వారు బుధవారం ప్రపంచ దోమల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జువాలజీ, ఆక్వాకల్చర్ విద్యార్థినీ విద్యార్థులు అందరూ ప్రజల్లో అవగాహన కల్పించడానికి దోమ కాటు వలన వచ్చే వ్యాధులు నివారణకు సంబంధించిన చర్యలు ఎలా తీసుకోవాలో తెలియచేశారు వేప నూనె దోమలను తరిమికొట్టడంలో సమర్థవంతంగా పనిచేస్తుందని దాని వాసన దోమలు భరించలేవని ఈ వేప నూనె ఇళ్లల్లోకి ప్రవేశించే దోమలు కీటకాలు వంటి వాటిని అరికట్టడానికి ఎంతగానో పనిచేస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శివనాథ్ , రసాయన శాస్త్ర శాఖధిపతి,ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ జి.గిరి ప్రసాద్, పిజి రసాయన శాస్త్ర శాఖధిపతి డాక్టర్ వి ఎన్ వి కిషోర్. డాక్టర్ వి సుభాషిణి ,వృక్షశాస్త్రం శాఖధిపతి సి. హెచ్. బ్యూలా రంజని, జంతుశాస్త్రం శాఖధిపతి డి. ఎ. కిరణ్మయి ఎన్. రమణారావు విద్యార్థిని విద్యార్థులుల పాల్గొన్నారు.

జాతీయస్థాయి కరాటే పోటీలలో డా.కె.కె.ఆర్ గౌతమ్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - గుడివాడ : ఇటీవల ఒంగోలులో జరిగిన రాష్ట్రస్థాయి సికోకాయ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన ఆల్ ఇండియా ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్‌లో డా॥ కె.కె.ఆర్ గౌతమ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల ప్రిన్సిపాల్స్ సత్యారామ్, లక్ష్మీప్రసాద్‌లు తెలిపారు. బుధవారం స్థానిక బైపాస్‌రోడ్డులోని కెకెఆర్‌పా గౌతమ్ స్కూల్‌లో అభినందన సభను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరాటే పోటిలలో అత్యంత ప్రతిభ కనబర్చిన బి.చాతుర్య గోల్డ్ మెడల్, కె.ధాత్రిక గోల్డ్ మెడల్, ఎస్. కారుణ్య బ్రాంజ్ మెడల్, ఎస్.రిషత సిల్వర్ మెడల్ సాధించినట్లు, కోచ్ ఎస్.వెంకటేశ్వరరావును అభినందించారు.